నల్లగొండ ప్రభాత వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 5, మార్చి 2024 16 పేజీలు



## సీసీఐ(ఎఫ్‌సీఐ) పత్తి గోదాములో అగ్నిప్రమాదం

వలిగొండ, ప్రభాతవార్త : పత్తి గోదాములో పత్తి దగ్ధం అయిన ఘటన మండలంలోని టేకులసోమారంలో చోటుచేసుకుంది. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని టేకులసోమారంలోని సీసీఐ(ఎఫ్‌సీఐ) చెందిన పల్లవు కుమార్ పత్తి గోదాములో సోమవారం రాత్రి సమయంలో ప్రమాదవశాత్తు భారీ అగ్నిప్రమాదం సంబంవించి ఉవ్వెత్తున మంటలు ఎగిసిపడుతున్నాయి.



16లో...



## గ్యారెంటీలతో ఎన్నికల బరిలోకి బీజేపీ

- తెలంగాణలో 9 మంది లోక్‌సభ అభ్యర్థుల ఖరారు
- భువనగిరి నుండి పోటీ చేయనున్న బూర నర్సయ్యగౌడ్
- అభ్యర్థుల ఖరారుకు రాజకీయ పక్షాల కసరత్తు

ప్రభాతవార్త, సూర్యాపేట : లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో విడుదల కానున్నందున వివిధ రాజకీయ పక్షాలు ఎన్నికల సమరానికి సమాయత్తం అవుతున్నారు. రోజు రోజుకు పొలిటికల్ హీట్ పెరుగుతుంది. ఈ నెలలో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్డ్ ప్రకటించే అవకాశం ఉండడంతో వివిధ రాజకీయ పక్షాలు ఎన్నికల మ్యానిఫెస్టోతో మరోమారు ప్రజల ముందుకు వస్తున్నాయి. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు లోక్‌సభ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఆరు గ్యారెంటీలతో ముందు వరుసలో నిలిచిన కాంగ్రెస్ బీజేపీ కూడా నాలుగు గ్యారెంటీలు అమలు చేస్తామంటూ ప్రజల ముందుకు వస్తుంది. విజయ సంకల్పయాత్రలు ముగియడంతో రెట్టింపు ఉత్సాహంతో బీజేపీ లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగుతుంది. విజయసంకల్పయాత్రలకు ప్రజల నుంచి మంచి స్పందన లబించడంతో పార్టీ శ్రేణుల్లో జోష్‌ను నింపింది. లోక్‌సభ ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి మెజార్టీ స్థానాల్లో గెలుచుకునేందుకు పార్టీ శ్రేణులు కసరత్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే బీజేపీని గెలిపిస్తే నాలుగు గ్యారెంటీలు అమలు చేస్తామని కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

వివరాలు 2లో..

## బిజెపి చూపు... శానంపూడి వైపు.....?



వివరాలు 2లో..

- మాజీ ఎమ్మెల్యేపై సోషల్ మీడియాలో వైరల్
- హుజుర్‌నగర్ నియోజకవర్గంలో సర్వత్రా చర్చ
- రెండు రోజులు ఢిల్లీలో మకాంపై క్యాడర్‌లో గుసగుస
- బిజెపి ఆపరేషన్ ఆకర్ష్‌లో శానంపూడిపై అదిష్ఠానం

హుజుర్‌నగర్ మార్చి 4 ప్రభాతవార్త : రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బిజెపి తెలంగాణలో పట్టు సాధించేందుకు ఆపరేషన్ ఆకర్ష్‌ను పకడ్బందీగా అమలు చేస్తుంది. దీనిలో భాగంగా బిజెపి అదిష్ఠానం దృష్టి హుజుర్‌నగర్ నియోజకవర్గం పడిందని సమాచారం. హుజుర్‌నగర్ మాజి ఎమ్మెల్యే బిఆర్ఎస్ నాయకులు శానంపూడి సైదిరెడ్డిపై బిజెపి చూపు పడిందనే విషయం ఇప్పుడు నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా నిలిచింది. గత నాలుగు రోజులుగా నియోజకవర్గ వ్యాప్తంగా సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతుంది. దీంతో నియోజకవర్గం వ్యాప్తంగా సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. బిజెపి అదిష్ఠానం రాష్ట్ర నాయకత్వం ఉమ్మడి నల్గొండ జిల్లాలో తమ పార్టీ బలం పెంచుకునేందుకు చురుకుగా పావులు కదుపుతుంది. జిల్లా వ్యాప్తంగా కొంతమేరకు క్యాడర్ బలంగా ఉన్న నాయకులను ఎంచుకుని వారిని పార్టీలోకి తీసుకునేందుకు వల విసురుతున్నట్లు తెలుస్తుంది.

## యాదాద్రి జిల్లా అడిషనల్ కలెక్టర్ సస్పెండ్



గుండాల, ప్రభాతవార్త: యాదాద్రి జిల్లా అడిషనల్ కలెక్టర్ ఏ.భాస్కరరావుపై తెలంగాణ రెవెన్యూ శాఖ సస్పెన్షన్ వేటు వేసింది. ఈ మేరకు సోమవారం ప్రిన్సిపాల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో లోక్ సభ నియోజకవర్గాలల్లో మూడేళ్లు పని చేసిన వారిని బదిలీ చేయాలని, ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. అయితే భాస్కర్ రావు భువనగిరి పార్లమెంట్ పరిధిలో నియోజకవర్గాలల్లో నాలుగేళ్లుగా విధులు నిర్వహిస్తూ ఇంకా మూడు సంవత్సరాలు పూర్తి కాలేదని, తప్పుడు సమాచారం ఇవ్వడంతో ఎన్నికల కమిషన్ విచారణ జరిపి చర్యలు చేపట్టారు. కమిషన్‌కు తప్పుడు సమాచారం ఇవ్వడంతో సోమవారం ప్రిన్సిపాల్ సెక్రటరీ ఈ నిర్ణయం తీసుకున్నారు.

## నెర్రలు బారుతున్న పంట పొలాలు





2లో...

- వరి పంటలను పశువుల మేతకు వదిలేస్తున్న రైతన్నలు
- గత ఏడాది మండుటెండల్లో సైతం చెరువులు లేని నీటి ఎద్దడి
- పదేండ్ల తర్వాత రైతులకు కరువు ఛాయలు

మోటకొండూర్ ప్రభాతవార్త, : మోటకొండూర్ మండలంలో భూగర్భ జలాలు అడుగంటి బోర్లు పోయక యాసంగి వరి పంటలు ఎండి పోతుండడంతో రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి నానా తంటాలు పడుతున్నారు. పెట్టుబడులకు డబ్బులు లేక అరకొరగా పంటలను సాగు చేసిన రైతులు పంటలను కాపాడుకునే ప్రయత్నంలో అప్పులు చేసి విచ్చలవిడిగా బోర్లు వేస్తూ, బావులు తవ్విస్తూ నీళ్ళు పడక ఆర్థికంగా కృంగిపోతున్నారు. మండల పరిధిలోని మేడికుంటపల్లి గ్రామానికి చెందిన రైతులు పన్నాల అంజిరెడ్డి 12 ఎకరాలు వరి సాగు చేయగా ఏడు ఎకరాలు పూర్తిగా ఎండిపోయిందని పశువులకు మేతకు వదిలేసానని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు బోర్లు వేయగా ఒక్క బోరు నుంచి కూడా ఒక చుక్క కూడా నీరు పడలేదని వాపోయారు.

# బిజెపి చూపు....శానంపూడి వైపు.....?

మొదటి పేజీ తరువాయి

హుజుర్‌నగర్ నియోజకవర్గంలో తక్కువ సమయంలో రాజకీయంగా ప్రజల్లో ఎక్కువ గుర్తింపు తెచ్చుకున్న నాయకునిగా శానంపూడికి గుర్తింపు ఉంది. ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే గా గెలిచిన శానంపూడి సైదిరెడ్డి మూడు సంవత్సరాల పాటు నియోజకవర్గంలో విపరీతంగా తిరిగారు. ఆయన తిరగని పల్లెలేదు. దీంతో తక్కువ సమయంలో నియోజకవర్గం ప్రజల్లో శానంపూడి సైదిరెడ్డి పేరు తెచ్చుకున్నారనే విషయం అందరికి తెలిసిందే. ఇటివల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఓడిపోయారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినప్పటికి ఎంతో కొంత క్యాడర్ ఉన్న నాయకునిగా బిజెపి అదిష్ఠానం గుర్తించడంతో శానంపూడిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిసింది. ఈమేరకు ఆయనతో బిజెపి అదిష్ఠానం మంతనాలు కూడా జరిపినట్లు ప్రచారం జరుగుతుంది. ఇటివల శానంపూడి ఢిల్లి వెళ్లి రెండు రోజులు అక్కడే మకాం వేయటం ఈప్రచారాలకు బలం చేకూరుస్తుంది. శానంపూడి సైదిరెడ్డి సన్నిహిత వర్గం మాత్రం వ్యాపార పనులపై వారంరోజులు టూరుకు వెళ్లినట్లు చెప్తున్నప్పటికి రాష్ట్రంలో బిఆర్ఎస్‌లో నెలకొన్న కొన్ని రాజకీయ పరిస్థితులు కూడా కొత్త ఆలోచనలకు ఆజ్యం పోస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. సోషల్ మీడియాలో ఈవిషయం వైరల్ అవుతున్నప్పటికి మాజి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గాని పార్టీ వర్గాలు గాని ఖండించకపోవడం కూడా వైరల్ అవుతున్న ప్రచారానికి బలం చేకూరుస్తుందనే చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతుంది. ఇది ఇలా ఉండగా నియోజకవర్గానికి తక్కువ కాలంలో ఎంతో అభివృద్ధి చేసినప్పటికి అనేక మంది నాయకులు ఎన్నికల ముందు పార్టీని వీడటం, సన్నిహితంగా మెలిగిన వారు దూరం కావటం కొంత కలత చెందటానికి కారణం కాగా, ఎన్నికల సమయంలో రాష్ట్ర నాయకత్వం నియోజకవర్గంపై వ్యవహరించిన తీరుపై కూడా కాస్తంత అసంతృప్తిగా ఉన్నట్లు పార్టీ సన్నిహిత వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. దీనికి తోడు ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు,వడివడిగా మారుతున్న రాజకీయ సమీకరణాలు, బిజెపి అదిష్ఠానం తీసుకొస్తున్న వత్తిడి మాజి ఎమ్మెల్యేను డైలమాలో పడేసినట్లు చర్చ జరుగుతుంది. అంతేకాకుండా కేంద్రంలో మళ్లి బిజెపి అధికారంలోకి వస్తుందనే నమ్మకం కూడా ఆయన రాజకీయ భవిష్యత్తుపై ఆలోచనలో పడవేసినట్లు తెలుస్తుంది.అయితే బిఆర్ఎస్‌లో కెటిఆర్‌తో ఉన్న బలమైన సంబంధాలు తన రాజకీయ భవిష్యత్తుకోసం వేసే అడుగులకు అడ్డంకిగా మారుతున్నాయనే ప్రచారం పార్టీ క్యాడర్‌లో జరుగుతుంది. బిజెపిలోకి చేరితే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ ఎంపి సీటు కూడా ఇస్తామని ఆశ చూపినట్లు విశ్వసనీయంగా తెలిసింది. బిజెపి జరుపుతున్న చర్చలపై బయటకు అలాంటిది ఏమిలేదని చెప్తున్నప్పటికి పార్టీ మారే విషయంపై మాజి ఎమ్మెల్యేను ఆలోచనలో పడవేసేవిధంగా చేయటంలో అదిష్ఠానం సక్సెస్ అయినట్లుగా బిజెపి పార్టీ వర్గాలు పేర్కొనటం గమనార్హం. ఏది ఏమైనసప్పటికి మాజి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తన రాజకీయ భవిష్యత్తుపై తీసుకునే నిర్షయం ఎలా ఉండబోతుందనే విషయంపై నియోజకవర్గం వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. మరో రెండు మూడు రోజుల్లో బిజెపి మరికొన్ని ఎంపి సీట్లు ప్రకటించేందుకు సిద్దపడుతున్న ప్రస్తుత సమయంలో హుజుర్‌నగర్ నియోజకవర్గంపై చర్చ జరగటం అటు బిఆర్ఎస్, ఇటు బిజెపి క్యాడర్‌లో రాజకీయ చర్చకు తెరలేపినట్లయ్యింది. నియోజకవర్గంలో వైరల్ అవుతున్న ఈవిషయంపై మాజి ఎమ్మెల్యే ప్రకటించే నిర్ణయం సంచలనాన్ని సృష్టిస్తుందా....? లేదా ఇదంతా కేవలం రాజకీయ ప్రచారంగానే మిగిలిపోతుందా అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొందనేది వాస్తవం.

# గ్యారెంటీలతో ఎన్నికల బరిలోకి బీజేపీ

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ అభివృద్ధికి గత పదేండ్లకాలంలో కేంద్ర ప్రభుత్వం రూ.9లక్షల కోట్లు ఖర్చు చేసిందని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో లోక్‌ఎస్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే నాలుగు గ్యారెంటీలు అమలు చేస్తామని అన్నారు. మొదటి గ్యారెంటీగా వ్యవసాయ రంగం అభివృద్ధితో పాటు రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న నేపథ్యంలో వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు గాను మొదటి గ్యారెంటీగా పేర్కొన్నారు. రెండవ గ్యారెంటీగా మహిళ సంక్షేమం, సాధికారతతో పాటు మరిన్ని హక్కులు కల్పించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. మహిళా ఓట్లను బీజేపీ వైపు తిప్పుకునేలా వ్యూహాత్మకంగా వ్యవహరించి రెండవ గ్యారెంటీలో మహిళల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారు. మూడవ గ్యారెంటీలో దేశంలో అధికశాతం ఉన్న యువశక్తిని దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడంతో పాటు వివిధ రంగాల్లో ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోనున్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్నందున వారి అభ్యున్నతికి బీజేపీ ప్రయత్నిస్తుంది. అందులో భాగంగానే యువ శక్తిని పార్టీ వైపు తిప్పుకునేందుకు మూడవ గ్యారెంటీలో యువతను దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేయనున్నారు. నాలుగవ గ్యారెంటీగా రానున్న ఐదు సంవత్సరాల కాలంలో పేదలందరిని ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. నేటికి దేశవ్యాప్తంగా ఎంతోమంది పేదలు ఉన్నందున వారి అభివృద్ధికి బాటలు వేసేందుకు నాలుగవ గ్యారెంటీలో పేదల అభ్యున్నతికి ప్రాధాన్యత ఇచ్చారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను ప్రకటించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అదే తరహాలో నాలుగు గ్యారెంటీలను ప్రకటించి లోక్‌సభ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను గెలుచుకునేందుకు బీజేపీ సమాయత్తం అవుతుంది. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులు అమలు చేయనున్న గ్యారెంటీలు, తదితర అంశాలను లోక్‌సభ ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేసి విజయబాహుట ఎగురవేసేందుకు బీజేపీ వ్యూవహాత్మకంగా ముందుకు సాగుతుంది. ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాలు ఉండగా .. 9 స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ఖరారు చేసింది. అభ్యర్థులను ప్రకటించడంలో బీజేపీ ముందు వరుసలో నిలిచింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో రెండు లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. నల్లగొండ, యాదాద్రి భువనగిరి లోక్‌సభ స్థానాలు ఉండగా భువనగిరి నుండి బూర నర్సయ్యగౌడ్‌కు బీజేపీ టిక్కెట్ ఇచ్చింది. 2014లో భారత రాష్ట్ర సమితి నుండి లోక్‌సభకు ఎన్నికైన బూర నర్సయ్యగౌడ్ 2019లో ఓటమి పాలయ్యారు. మునుగోడు శాసనసభ ఉప ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీలో చేరి పార్టీ అభివృద్ధికి పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో భువనగిరి లోక్‌సభ నుండి పోటీ చేసేందుకు నర్సయ్యగౌడ్‌కు పార్టీ అవకాశం కల్పించింది. నల్గొండ లోక్‌సభ స్థానానికి అభ్యర్థిని ఇంకా ఖరారు చేయలేదు. రెండవ జాబితాలో ఖరారు చేయనున్నారు. శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో దెబ్బతిన్న బీజేపీ పార్లమెంట్ ఎన్నికల్లో సదరు సమస్య పునరావృతం కాకుండా చూసుకునేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తుంది. సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాష్ట్రంలో పర్యటించారు. అదిలాబాద్, రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొనడంతో పార్టీ శ్రేణుల్లో జోష్ నింపింది. పార్టీ ఎన్నికల ప్రచారాన్ని సైతం మోడీ ప్రారంభించారు. బహిరంగ సభలతో పార్టీకి మరింత ఊపు వస్తుందని బీజేపీ శ్రేణులు భావిస్తున్నారు. మరిన్ని సభలను నిర్వహించి ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు బీజేపీ ఇప్పటికే వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుంది. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికలో తలమునకలు అయ్యింది. ఒక్కొక్క నియోజకవర్గం నుండి ముగ్గురు అభ్యర్థుల పేర్లను పార్టీ అధిష్టానానికి పంపారు. ఆశావాహులు టిక్కెట్ల కోసం పైరవీలు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో టిక్కెట్ల కోసం పోటీ పడే ఆశావాహుల సంఖ్య అధికంగానే ఉంది. అధిష్టానం మాత్రం గెలుపుగుర్రాలకే టిక్కెట్లు ఇచ్చేందుకు మొగ్గు చూపుతోంది. ఆరు గ్యారెంటీలలో నాలుగు గ్యారెంటీలను ప్రభుత్వం సమర్ధవంతంగా అమలు చేస్తుంది. ఎన్నికల షెడ్యూల్డ్ విడుదల అయ్యే నాటికి మరో రెండు గ్యారెంటీలను సైతం అమలు చేసి లోక్‌సభ గెలుపొందేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తుంది. ఇప్పటి నుండే కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను ఉత్తేజపరుస్తూ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను గెలుచుకునేందుకు కృషి చేస్తుంది. బీఆర్ఎస్ కూడా లోక్‌సభకు పోటీ చేసే అభ్యర్థుల పేర్లను సేకరించింది. కొత్తవారికి ఈ సారి టిక్కెట్‌లు ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్, బీజేపీలోకి పలువురు నాయకులు వలసలు పోతుండడంతో కొత్తవారికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని కల్పించేలా బీఆర్ఎస్ అధిష్టానం ప్రయత్నిస్తుంది. కొత్త నేతల పేర్లను పరిశీలిస్తుంది. కాంగ్రెస్‌పై రాష్ట్రంలో వ్యతిరేకత పెరుగుతుందని, పార్టీ అగ్రనాయకత్వం ఆరోపిస్తూ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను గెలుచుకునేందుకు ప్రయత్నిస్తుంది. శాసనసభ ఎన్నికల్లో దెబ్బతిన్న బీఆర్ఎస్ లోక్ సభ ఎన్నికల్లో ఆదిపత్యాన్ని నిలుపుకునేందుకు కృషి చేస్తుంది. వివిధ జిల్లాలో ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తుంది. నల్లగొండ, భువనగిరి లోక్‌సభ స్థానాల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులను ఖరారు చేయలేదు. గెలుపుగుర్రాలకు టిక్కెట్ ఇచ్చేందుకు బీఆర్ఎస్ పరిశీలన చేస్తుంది. గత నెలలో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ నల్లగొండలో భారీ బహిరంగ సభ నిర్వహించి పార్టీ శ్రేణుల్లో జోష్‌ను నింపారు. ఈ సారి లోక్‌సభ ఎన్నికల్లో కొత్తవారికి టిక్కెట్లు ఇచ్చి గెలిపించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఏది ఏమైనప్పటికి లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్డ్ ప్రకటించే అవకాశాలు దగ్గర పడుతుండడంతో వివిధ రాజకీయ పక్షాలు ఎన్నికల ప్రచారాల్లో నిమగ్నమయ్యాయి. ఎవరి పనులల్లో వారు ప్రచారాలు నిర్వహిస్తున్నారు. నాలుగైదు రోజుల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కూడా పోటీ చేసే అభ్యర్థులను ఖరారు చేయనున్నారు. వామపక్షాలైన సీపీయం, సీపీఐ ఎక్కడ నుండి పోటీచేస్తాయనేది నేటికి స్పష్టత రాలేదు. కాంగ్రెస్‌కు పొత్తు కుదుర్చుకుంటాయా అనే అంశం పరిశీలనలోనే ఉంది. ఎప్పుడు కార్యరూపం దాల్చుతుందో వేచిచూడాల్సిందే.

# నెర్రలు బారుతున్న పంట పొలాలు





మొదటి పేజీ తరువాయి

అదే గ్రామానికి చెందిన శంకర్ రెడ్డి 14 ఎకరాలు వరి పంట వేయగా 12 ఎకరాలు పూర్తిగా ఎండిపోయిందని తెలిపారు. పులగం పిచ్చిరెడ్డి, పన్నాల పిచ్చిరెడ్డి రైతుల కూడా పూర్తిగా వరి సాగు ఎండిపోయిందని తెలిపారు. మండల కేంద్రంలో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో కూడా ఇదే పరిస్థితి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత యేడాది యాసంగిలో మండల వ్యాప్తంగా 12,213.29 ఎకరాల్లో వివిధ రకాల పంటలను రైతులు సాగు చేశారు. అయితే ఈసారి సాగుకు అనుకూల పరిస్తితులు లేకపోవడంతో సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. ప్రస్తుత పరిస్థితుల్లో యాసంగి సీజన్‌లో 12,912 ఎకరాల్లోనే పంటలు సాగయ్యాయి. చాలా భూముల్లో రైతులు పంటలను సాగు చేయక పడావుగా ఉంచారు. గత యాసంగిలో మండు వేసివిలోనూ చెరువులు, కుంటలు నిండి కుండల్లా ఉండి.. పచ్చని పంటలతో కళకళలాడిన పొలాలు నేడు కళ తప్పిపోయి కనిపిస్తున్నాయి. గత యేడాది నవంబర్-డిసెంబర్ మధ్యకాలంలో 5.02 మీటర్ల లోతులో ఉన్న భూగరన జలాలు ఈ ఏడాది 8.2 మీటర్ల లోతులోకి పడి పోయాయి. జనవరి, ఫిబ్రవరి నెలల్లో జలాలు మరింత లోతుల్లోకి వెళ్లాయి. దీంతో బోర్లు, బావుల్లో నీటి మట్టాలు అడుగంటి గడ్డు పరిస్థితులు నెలకొన్నాయి. అడుగంటిన భూగర్భ జలాలతో బోర్లు సైతం ఆగిఆగి పోస్తుండడంతో పంటలకు పూర్తిస్థాయిలో నీరందడం లేదు. చెరువులు, కుంటలపై ఆశలు పెట్టుకోగా, అవి సైతం రోజురోజుకూ అడుగంటుతుండడంతో రైతుల పరిస్థితి నిరాశజనకంగా ఉంది.

## సాగు నీటికి కష్టమొచ్చింది

ఈ ఏడాది వానలు లేక చెరువులు ఎండిపోయాయి. ఎండలు ఎక్కువగా కొడితే ఉన్న బోర్లు ఆగి ఆగి పోస్తాయి. సాగునీటికి కష్ట కాలం తప్పేటట్టు లేదు. గతేడాది చెరువు, కుంటల్లో వ్రష్కలంగా నీళ్ళున్నాయి. ఈసారి అవి మొత్తం ఎండిపోయాయి. పదేండ్ల చెరువుల్లో సరిపడా నీళ్లుండి ప్రతి వానకాలంలో మూడు, నాలుగు నెలలు చెరువులు మత్తల్లు దుంకేవి. పంటలు పుష్కలంగా పండేవి. కానీ ఈసారి నీళ్ల లేక పంటలు ఎండిపోతున్నాయి. భూగర్భంలో నీళ్లు అడుగంటితే రైతులకు కన్నీళ్లు తప్పవు. రానున్న రోజుల్లో వానాలు రాకపోతే రైతుల బతుకులు అగమయ్యే పరిస్థితి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది ఇదే సమయానికి నీటితో కళకళలాడిన చెరవులు నేడు వెలవెలబోతున్నాయి. మండుటెండల్లోనూ మత్తళ్లు దుంకిన చెరువులు, వేసవికి ముందే అడుగంటుతున్నాయి. నిండుగా పోసిన బోర్లు సైతం నేడు బోరుమంటున్నాయి. రాబోయే రోజుల్లో గంధ మల్ల, బసవపురం ప్రాజెక్టుల ద్వారా రైతుల పంట పొలాలకు కాలువల ద్వారా నీరు అందించి రైతులను కాపాడాలని అన్నారు.


రైతు పన్నాల అంజిరెడ్డి


రైతు శంకర్‌రెడ్డి



## మాజీ మంత్రివర్యులు జానారెడ్డిని కలిసిన గోరంట్ల శివరాం ప్రసాద్

*నాగార్జునసాగర్, మార్చి 04,(ప్రభాతవార్త):*



నాగార్జునసాగర్‌కు చెందిన పూలే అంబేద్కర్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు గోరంట్ల శివరాం ప్రసాద్ సోమవారం నాగార్జునసాగర్‌లోని మాజీ మంత్రివర్యులు జానారెడ్డి నివాసంలో కలిసి ఆయనకు స్థానిక సమస్యలపై వినతి పత్రాన్ని అందించారని తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో వేసిన సిసి రోడ్లపై యువకులను వాహనాలను అతివేగంగా నడుపుతూ ప్రమాదాలకు లోనవుతున్నారని స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అలాగే డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని అన్నారు. ఆంధ్ర నుండి హైద్రాబాద్‌కు వెళ్ళే బస్సు అన్ని స్థానిక బస్టాండ్‌కు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విన్నవించినట్లు తెలిపారు. దీనిపై సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈయనతోపాటు కాంగ్రెస్ నాయకులు జోజి ఉన్నారు.

## జ్యోతిర్ముడితో శ్రీశైలంకు బయలుదేరిన శివ స్వాములు

*చౌటుప్పల్, మార్చి 4 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలంలో మండలం రోజులుగా శివదీక్షా స్వాములు ప్రత్యేక పూజలు చేస్తూ మండలం పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం జ్యోతిర్ముడి కట్టుకుని శ్రీశైలంకు బయలుదేరారు. జ్యోతిర్ముడి యాత్రను మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు జెండా ఊపి ప్రారంభించారు. అదే విధంగా శివ దీక్షా స్వాములకు పట్టణానికి చెందిన ఆరుట్ల శంకరయ్య పద్మ దంపతులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో శివ గురుస్వాములు ఆదిమూలం శంకర్, కుక్కల నర్సింహా, తోటి రమేష్, బీమగోని శ్రీరాములు, భారత్‌రాజ్ వెంకటరమణ, వీరమల్ల దాసు, సాయి, మధు, విగ్నేష్, భాను, అర్చకులు సంతోష్‌కుమార్ తదితరులున్నారు.

## లక్కారం చెరువులోకి గోదావరి జలాలను తరలించాలి : సిపిఎం

*చౌటుప్పల్, మార్చి 4 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారం చెరువులోకి బస్వాపురం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను నింపాలని, తంగడపల్లి చెరువులోకి చర్లగూడెం ప్రాజెక్టు నుంచి సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని గాంధీ పార్కు స్థలాన్ని సర్వే చేసి అన్యాక్రాంతం కాకుండా హద్దురాళ్లు నాటాలన్నారు. ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు మంజూరు చేసి ఇండ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డిఓకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి.పాషా, బొక్క బాలయ్య, దండ అరుణ్‌కుమార్, ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, ఉష్కాగుల శ్రీను, స్వామి, ఈదయ్య, కృష్ణ, నర్సింహా, నెలికంటి నర్సింహా, గుణమోని రాములు, యాదయ్య, భిక్షపతి, శంకర్‌రెడ్డి, చింతల సత్తిరెడ్డి, సత్యం, శివ, ప్రశాంత్, శంకర్‌రెడ్డి, స్వామి, రాజు, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*చౌటుప్పల్, మార్చి 4 ప్రభాతవార్త*



చౌటుప్పల్ పట్టణంలో ఇటీవల విద్యుదాఘాతానికి గురై టూ వీలర్ మెకానిక్ షాపు దగ్ధం కాగా తోటి షాపుల యజమానులు స్పందించి సమకూర్చిన రూ.70 వేలను బాదిత షాపు నిర్వాహకులు కె.రాజు, బి.జగన్‌లకు అందజేశారు. ఆపద సమయంలో సంఘటితంగా ఉంటూ ఆదుకునేందుకు ముందుకు రావాలని యూనియన్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టూ వీలర్ మెకానియక్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి ఊడుగు నాగరాజు, మహేష్, మండల అధ్యక్షులు బోయ యాదయ్య, పాక రాములు, వినుకొండ శ్రీధర్, శ్రీను, స్వామి, వి.అంజయ్య, శ్రీను, మహేష్, ప్రవీణ్, ఆంజనేయులు, లక్ష్మణ్, రవి, బాస్కర్, లింగస్వామి, నరేష్, కిరణ్, బోయ నర్సింహా, ఐలయ్య, శ్రీశైలం తదితరులున్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభం

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 4 ప్రభాతవార్త*



రైతులకు నాణ్యతతో కూడిన విద్యుత్‌ను అందించేందుకు నిరంతరం పాటు పడుతుందని ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి అన్నారు. వ్యవ సాయ బావుల వద్ద నెలకొన్న ఓల్టేజి సమస్యను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఆయన 25 హెచ్‌పి ట్రాన్స్ ఫార్మర్‌ను మంజూరు చేయడంతో సోమవారం ఎంపిపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏపూరి సతీష్, మాజీ సర్పంచ్ మల్లేపల్లి సునిత ప్రముఖ్‌రెడ్డి, నాయకులు మునగాల రమణారెడ్డి, నల్లబోతు సురేష్, దంటిక నర్సింహా, మునగాల గోవర్ధన్‌రెడ్డి, రైతులు బైకని విజయ్, రాసమల్ల వీరేశం, నక్క రాములు, గుండమల్ల భిక్షపతి, కిష్టయ్య, క్రిష్ణస్వామి తదితరులున్నారు.

## రాజాపేట మండల పార్టీ అధ్యక్ష పదవికి పది మంది పోటీ

**-జిల్లా అధిష్టానానికి నివేదిక పంపిస్తానన్న రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య**



**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండల బీజేపీ పార్టీ అధ్యక్ష పదవికి పదిమంది పోటీలో ఉన్నారు. సోమవారం రాజాపేటలోని అతిథి గృహంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సమావేశంలో ఎన్నికల నిర్వహణ అధికారిగా రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య హాజరయ్యారు. చివరి వరకు మొత్తం పదిమంది అధ్యక్ష పదవికి పోటీలో ఉండగా, పూర్తి వివరాలను జిల్లా పార్టీ నాయకత్వానికి వివరించి నివేదిక సమర్పించనున్నట్లు తర్వాత నిర్ణయం జిల్లా పార్టీ తీసుకొని ఉన్నట్లు బొట్టు అబ్బయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండలంలోని నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పార్టీ బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

*చిట్యాల రూరల్, మార్చి 4, ప్రభాతవార్త:*



విద్యార్థులు ఏకాగ్రతతో చదివి నూరుశాతం ఫలితాలు సాధించాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ అన్నారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 35 మంది విద్యార్థులు త్వరలో జరుగనున్న వార్షిక పరీక్షలకు హాజరుకానున్న నేపథ్యంలో ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు తదితర పరీక్ష సామాగ్రిని ఆయన ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సైదానాయక్‌తో కలిసి అందజేసి మాట్లాడారు. విద్యార్థి దశలో పదో తరగతి అందులో సాధించే మార్కులు ఎంతో కీలకమని, బంగారు భవిష్యత్తు కోసం విద్యార్థులు నిరంతరం కష్టపడి చదివి మంచి మార్కులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలయ్య, నయిముద్దీన్, అశ్రఫ్ అలీ, జ్యోతి, జానకిరాములు, నవనీత, శ్రీలత, ఆసరా సంస్థ సభ్యులు ఎల్లాచారి, లింగస్వామి, అర్జున్, రాజు, లెనిన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఏక నామ హరే రామ కృష్ణ భజన

**-ప్రసాద వితరణ చేసిన ఉప్పల రమేష్ స్వప్న పుణ్య దంపతులు**



*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేటలో ఏక నామ సంకీర్తన అత్యంత భక్తి భావంతో సాంప్రదాయంగా శ్రీరామ శ్రీకృష్ణ నామ జప యజ్ఞం సోమవారం రాజాపేటలో ఉత్సాహంగా సాగింది. అత్యంత మహిమగల అతి పురాతన కోరిన కోరికలు తీర్చే శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో రాత్రి శతకోటి హరే రామ నామ సంకీర్తన కార్యక్రమం సందర్భంగా శ్రీరామ శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. 7 గంటలకు ప్రారంభం అయిన ఈ కార్యక్రమం గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ది సంఓతష్ కుమార్, నాల్ల శేఖర్, బెజుగం చంద్ర శేఖర్, కూనూరు బిక్షపతి, మహంత్ మఠంల రమేశ్వర్ దాస్, ఆనందం, ఉప్పల రమేష్, బిర్రు శ్రీను, భద్రప్ప, ఎక్కలదేవి నర్సింలు, బిర్రు భాగ్యలక్ష్మి, గౌటే బాలరాజు, బల్ల దామోదర్, పబోజు రాధమ్మ, అమృత, భార్గవ్, శ్రీరామ్, వినయ్ కుమార్, సాహిత్, విరాట్, దీక్షిత్, అభి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్థప్రసాదాలను అందజేశారు. ఉప్పల రమేష్ స్వప్న దంపతులు, కుటుంబ సభ్యులు ప్రసాదం పంపిణీ చేశారు. దంపతులకు అర్చకులు ఆశీర్వచనం చేయగా ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు.

# నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో కూలీలకు 200 రోజులు ఉపాధి హామీ పనులు కల్పించాలి

**-వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు**

మునగాల ప్రభాతవార్త:

నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలో సాగర్ జలాలలు రాకపోవడంతో 30 శాతం మాత్రమే వరి పొలాలు నాట్లు పెట్టారని, దీంతో పనులు లేక వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయ కూలీలను ఆదుకునేందుకు ప్రభుత్వం 200 రోజులు నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని గ్రామాలలో ఉపాధి హామీ పనులు కల్పించి వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి, మాట్లాడుతూ.. ఆయకట్టు పరిధిలో అనేక గ్రామాలలో త్రాగునీటి సమస్య త్రీవంగా ఉందని, ప్రభుత్వం వెంటనే సాగర్ జలాల ద్వారా నీటిని విడుదల చేసి లిఫ్టుల ద్వారా చెరువులు, కుంటలను నింపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ



వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ట వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పులుసు సత్యం, సోమపంగా జానయ్య, ఆరే రామకృష్ణారెడ్డి, జంపాల స్వరాజ్యం, రావులపెంట వెంకన్న, కెవిపేఇఎస్ జిల్లా నాయులు నందిగామ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలలో బంగారు పతకం

కోదాడ రూరల్,ప్రభాతవార్త:

ఫిబ్రవరి 1వ తేదీ నుండి నాలుగవ తేదీ వరకు హైదరాబాద్‌లోని బాచుపల్లిలో జరిగిన 49వ జూనియర్ నేషనల్ కబడ్డీ పోటీలలో స్థానిక కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని బంగారు పతకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ నాగు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో బిఎ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పి.కృష్ణవేణి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా తరపున ఆటలో పాల్గొని బంగారు పతకాన్ని సాధించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రథమ సంవత్సరం చదువుతున్న శ్రీజ ఇదే పోటీలలో తెలంగాణ టీంకు ప్రాతినిధ్యం



వహించినట్లు, అదేవిధంగా తమిళ నాడులోని అలగప్ప యూనివర్సిటీలో జరిగిన కబడ్డీ పోటీలలో మహాత్మా గాంధీ యూనవర్సిటీకి ప్రాతినిధ్యం వహించినట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకేతర బృందం విద్యార్థులు విజేతలను అభినందించ డంతో పాటు వారి విజయానికి కృషి చేసిన కోచ్‌లు నామ నరసింహారావు తురక రమేష్ ఇన్చార్జి పిడి రామారావులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

కోదాడ రూరల్,ప్రభాతవార్త:

అక్రమంగా ఇసుకను ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఏపీ, కీసర నుండి కోదాడకు తరలిస్తున్న టిప్పర్‌ను గుడిబండ గ్రామ శివారులో రూరల్ పోలీసులు పట్టుబడి చేయడం జరిగింది. మండల పరిధిలోని తోరకుంట గ్రామానికి చెందిన పాలడుగు అంజయ్యపై, టిప్పర్ ఓనర్‌పై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఏఎస్ఐ ఆనంద నాయక్ తెలిపారు.



## అంగరంగ వైభవంగా శ్రీ చెన్నకేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలోని శ్రీ చెన్నకేశ్వర స్వామి వారి దేవస్థానంలో సోమవారం చెన్నకేశ్వర ఆలయ భక్త బృందం ఆధ్వర్యంలో శ్రీ చెన్నకేశ్వర స్వామి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం రుద్రాభిషేకం నిర్వహించి అనంతరం వేద బ్రాహ్మణులు వేద మంత్రం చరణాలతో స్వామివారి కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారి ఓడి బియ్యాన్ని సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద బ్రహ్మణులు అప్పల గోపాల శర్మ, అప్పల భవానంద శర్మ, సత్యం పంతులు అన్నదానాన్ని కొండ నరసింహులు, పలుగుల భాస్కర్, దొమ్మాట బాబు సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు, గ్రామస్తులు పలుగుల లింగయ్య, పలుగుల నర్సింగరావు, పలుగుల పవన్‌కుమార్, పలుగుల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

తుర్కపల్లి ప్రభాతవార్త:



గ్రామాల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం వేల్పుపల్లి, దత్తాయపల్లి, ఇబ్రహీంపూర్, కోనాపూర్, వీరారెడ్డిపల్లి, గంధమల్ల, మంచిరోని మామిళ్ల గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల కింద మంజూరైన సీసీ రోడ్డులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అప్పుల తెలంగాణను అభివృద్ధి తెలంగాణగా మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంది ప్రతి గ్రామానికి రూ.10లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను, రూ.500 సిలిండర్ పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. రాబోవు కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్ని అమలు చేస్తామని అన్నారు. గంధమల్ల రిజర్వాయర్‌పై గ్రామస్తులు అధైర్య పడవద్దని అండగా ఉంటానని, ఒక్క ఇల్లు గాని ఒక్క గుంట జాగ కూడా అన్యాయం జరగనివ్వనని గ్రామస్తులకు తెలిపారు. రాబోవు కాలంలో కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పార్లమెంటు అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపీటీసీలు మోహన్‌బాబు నాయక్, గిద్దె కరుణాకర్, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరుప్పల ఐలయ్య, మండల ఉపాధ్యక్షుడు బొత్త రాములు, ఓబీసీ మండల అధ్యక్షుడు రామగోని వెంకటేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు దేవరుప్పల మల్లేష్, నాగయ్యపల్లి శివరాములు, జింకల ఎల్లేష్ యాదవ్, నాయకులు డొంకని వెంకటేష్, ఎరుకల వెంకటేష్ గౌడ్, అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నడిగూడెం,మార్చి04, ప్రభాతవార్త :



మండలం కేంద్రమైన నడిగూడెంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను జడ్పీటీసీ, జిల్లా పరిషత్ సాంఘిక సంక్షేమ స్థాయి సంఘాల చైర్‌పర్సన్ బాణాల కవితనాగరాజు, ఎంపీటీసీ గుండు శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. కోడాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డి సహకారంతో రూ.40 లక్షలు మంజూరు కావడంతో ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. రోడ్డు నిర్మాణంతో ప్రజల ఇబ్బందులు తొలగనున్నాయి. రాకపోకలకు సౌకర్యంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్, నాయకులు నర్సిరెడ్డి, వెంకటరెడ్డి, గడ్డం మల్లేష్, కాసాని వెంకన్న, ఇస్మాయిల్, రాము, నాగరాజు, మహేందర్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## విపరీతంగా పురుగుమందులు వినియోగించవద్దు

నడిగూడెం,మార్చి04, ప్రభాతవార్త :



నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యమని విపరీతంగా పురుగు మందులు ఉపయోగించడంతో భూసారం దెబ్బతింటుందని రసాయన వ్యవసాయం చేయడంతో భూసారం దెబ్బతింటుందని సిరి ఫౌండేషన్ చైర్మన్ ఎం.గోపి అన్నారు. సోమవారం మండలంలోని శ్రీరంగాపురం, చాకిరాల గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గత 60 ఏండ్లుగా రసాయన వ్యవసాయం చేస్తున్నారని దీంతో భూసారం దెబ్బతింటుందని గోపి అన్నారు. విపరీతంగా పురుగుమందులు ఉపయోగించడంతో వరిపైర్లు రోగాల భారిన పడుతున్నాయని అన్నారు. రైతులు అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టాలన్నారు. జీవామృతం, కాషాయం, ఘనజీవామృతం తదితర ద్రావణాల తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## నగదు బదిలీపై పునఃసమీక్ష చేయాలి

నడిగూడెం,మార్చి04, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం నగదు బదిలీ అంశాన్ని ముందుకు తీసుకురాకపోవడంతో మహిళలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని నగదు బదిలీపై ప్రభుత్వం పునఃసమీక్ష చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్ కోరారు. బ్యాంకు ఖాతాల్లో నగదు చెల్లింపుల అంశంపై పునరాలోచన చేయాలన్నారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్‌ను పేదలందరికి అందజేయాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకంను అమలు చేస్తున్నారని నగదు బదిలీ అంశాన్ని పరిశీలించకపోవడం శోచనీయమని అన్నారు. గ్యాస్ ఏజెన్సీలతో ప్రభుత్వం చర్చించి రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందజేసేలా చూడాలని శ్రీనివాస్ కోరారు. ఆరు గ్యారెంటీలను సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు.

# బిఆర్ఎస్ చేసిన అవినీతిపై సమగ్ర విచారణ చేపిస్తాం

**హరితహరం పేరుతో రూ.కోట్ల నిధులు దుర్వినియోగం**

**మున్సిపల్ సమావేశంలో చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి**



*నల్గొండ అర్బన్, మార్చి4, ప్రభాతవార్త:*
నల్గొండ మున్సిపాలిటీ అభివృద్ధి పేరుతో గత బిఆర్ఎస్ నాయకులు, ప్రభుత్వ అధికారులు, అవినీతి అవకతవకలకు పాలడ్డారని వారిపైన సమగ్రమైన విచారణ జరిపించి దోషులను బయట పెడతామని తప్పుచేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గ్రీన్ బడ్జెట్ పేరుతో హరితహారం మొక్కలకు రూ.18కోట్లు ఖర్చు చేసినట్లు చూపించారని, ఇష్టానుసారంగా కొన్నింటి అంచ నాలు పెంచుకుంటుపోయి అవినీతి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కౌన్సిల్ సమావేశం చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అద్యక్షతన నిర్వహించారు.ముందుగా గతంలో అభివృద్ధి మాటున అక్రమాలకు పాల్పడ్డారని, బాద్యులైన మున్సిపల్ నిధులను కౌన్సిలర్ ఖయ్యుంబేగ్ కోరారు. ఇష్టం వచ్చినట్లు ఖర్చులు చూపించి మున్సిపల్ నిధులను కౌన్సిల్ అనుమతి లేకుండానే ఇతర పనులకు దారి మళ్లించారని అలాంటి వాటిపై పూర్తిస్థాయి విచారణ జరిపించి సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసు కోవాలన్నారు. గత పాలనలో సిద్దిపేట, సిరిసిల్ల వాళ్లు వచ్చి నల్గొండ మున్సిపాలిటిని కొల్ల గొట్టారని ఆరోపించారు. కాలనీల్లో కొంచెం అభివృద్ధి జరగలేదని తెలిపారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ మాట్లాడుతూ గతంలో స్మశాన వాటికలు, పార్కుల అభివృద్ధి పేరుతో నిధులను దారి మళ్లించారన్నారు. రూ.56కోట్లు పట్టణ ప్రగతి నిధులు, రూ.36కోట్ల టిఎస్‌బిపాస్, రూ.17కోట్ల ఎల్ఆర్ఎస్ నిధులతో వార్డుల్లో అభివృద్ధి చేయకుండా ఇష్టం వచ్చినట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. వీటన్నంటిపై విచా రణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ స్మశాన వాటికల్లో కనీస సౌకర్యాలు లేక అంత్య క్రియల సమయంలో మహిళలు బట్టలు మార్చు కోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తగిన వసతులు కల్పించాలని కోరారు. బిజేపిఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ మాట్లాడుతూ గతంలో కౌన్సిల్ అనుమతి లేకుండానే పనులు చేపట్టారని, ప్రతి పని కౌన్సిల్ ద్వారానే చేపట్టాలని డిమాండ్ చేశారు. త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కౌన్సిలర్లు లేవనెత్తిన పలు అంశాలపై మాట్లా డారు.2014 నుంచి ఉద్యోగులు కొంతమంది అధికారులు అక్ర మాలకు పాల్పడ్డారని, కొన్ని పైళ్లను తగలబెట్టి పలువురు ఉద్యో గులు సస్పెండ అయ్యారన్నారు. ఎస్ఆర్,పట్టణ ప్రగతి నిధులను అనవసరపు వాటికి ఖర్చు చేసి దుర్వినియోగం చేశాడన్నారు.చర్లపల్లిపార్కులో రూ.4.5కోట్లు ఖర్చు చేసినా ఒక్క మనిషి కూడా వెళ్లలేదన్నారు. రూ.4.కోట్లు సమీకృత మార్కెట్ రూ.8.75 కోట్లకు పైగా గ్రానైట్ బండలు వేసి నిధులు వృదా చేశారని తెలిపారు.పట్టణంలో జరిగిన అవ కతవకలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ హరిచందన దాసరి దృష్టికి తీసుకుపోయి విచారణ చేయించి తప్పుచేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఇక నుంచి అవినీతికి ఆస్కారం లేదని చిన్న తప్పు చేసి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఈఈరాములు,ఏసిపి నాగిరెడ్డి పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.




## ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై జిల్లా కలెక్టర్ సమీక్షా

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ



ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద ఎక్కువ మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు.సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా మత్స శాఖ ,ఎస్ సి,ఎస్ టి,బీసీ కార్పొరేషన్లు తదితర శాఖల ద్వారా చేతివృత్తుల వారికి ఇచ్చే యూనిట్లకు సంబంధించి వారికి అవగాహన కల్పించి మరింత ఎక్కువ మంది దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. ముఖ్యంగా ఆయా శాఖల అధికారులు ఈ విషయంలో సంబంధిత చేతి వృత్తుల వారికి విస్తృతంగా తెలియ చెప్పాలని కోరారు.రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



# బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి

**పోలీస్ గ్రీవేన్స్‌డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన అడిషనల్ ఎస్పి రాములు నాయక్**

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 41 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు,వృద్దులు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణిలో ప్రజా సమస్యల పట్ల అధిక ప్రాధాన్యత ఇస్తూ బాదితుల ప్రతి సమస్య కు స్పందిస్తూ పరిస్కరించే విధంగా కృషి చేయాలని ఆదేశాలతో, ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. పోలీస్‌స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో ఫ్రెండ్లీ పోలీసింగ్ విదానాన్ని అమలుపరుస్తూ వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తూ తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ప్రజావాణి ఆర్జీలను జాప్యంలేకుండా పరిష్కరించాలి



## జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఆర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఆర్జీలను స్వీకరించారు.ఆర్జీల స్వీకరణ అనంతరం ఆమె జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని సూచించారు.దానివల్ల దరఖాస్తు దారులకు మేలు కలుగుతుందన్నారు. ముఖ్యంగా నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాల్సిన ఆర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి వాటి పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.జిల్లాస్థాయితోపాటు, కిందిస్థాయి అధికారులు సైతం ఫిర్యాదుల పరిష్కారంలో చొరవ చూపాలని తెలిపారు. కొన్ని ఫిర్యాదుల పరిష్కారం లో భాగంగా జిల్లా అధికారులను తన దగ్గరకు పిలిపించుకొని వాటి పరిష్కారానికి జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు.రెవెన్యూ కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా రెవిన్యూ అధికారి డి.రాజ్యలక్ష్మి,జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.



## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విఫ్

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరరం ఆలయ నిర్వామకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాకన కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఏలగల రాజయ్య, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ మోహన్ బాబు, గ్రామ శాఖ అధ్యక్షులు బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అధికారిపై చర్యలు తీసుకోవాలి

...జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సిపిఐ నాయకులు

చండూరు,4మార్చి,(ప్రభాతవార్త:

చండూరు తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న సైదులు కార్యాలయంలో పని నిమిత్తం వచ్చే ప్రజలను లంచం ఇస్తేనే పనులు చేస్తానంటూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడంటూ సోమవారం జిల్లా కలెక్టర్ హరిచందనకు చండూరు సిపిఐ నేతలు ఫిర్యాదు చేశారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్ మాట్లాడుతూ ధరణి లోటుపాట్లను ఆసరాగా తీసుకొని అమాయక రైతులనుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కార్యాలయంలో ఆయన చేస్తున్న అవినీతి అక్రమాలపై ఆధారాలతో సహా జిల్లా ఉన్నతాధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. అవినీతికి పాల్పడుతున్న అధికారిపై చర్యలు తీసుకోవాలని, లేని ఎడల సిపిఐ ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ఆంధోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఆయన వెంట ఐఏటియుసి నాయకులు దోటి వెంకన్న, తదితరులు ఉన్నారు.



## కలెక్టర్ కార్యాలయం ముందు డీవీఆర్ వెంచర్ బాధితుల ధర్నా

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త:



సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు డివిఆర్ వెంచర్ బాధితుల ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితులు పాత్రికేయులతో మాట్లాడుతూ .. భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామ పరిధిలోని డివిఆర్ వెంచర్‌లో మొత్తం 121 మంది బాధితులు వడపర్తి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 503, 507, 509, 510, 521, 522, 523, 524, 530, 532 సర్వే నెంబర్‌లలో మొత్తం 14.20 ఎకరాల భూమిలో ప్లాట్‌ని చేసి డివిఆర్ రియల్ ఎస్టేట్ కంపెనీ యజమాని నుండి వడపర్తి గ్రామ రెవెన్యూ పరిధిలో ప్లాట్లను రిజిస్ట్రేషన్ వేసుకున్నామని, మాకు రిజిస్ట్రేషన్ అయిన భూములను ఓ వ్యక్తి దొంగ పట్టా చేయించుకుని భూమికి రైతుబంధు కూడా పొందుతున్నాడని, దొంగ పట్టా పొందిన పాస్ బుక్ సర్వే నెంబర్ టి30050030689 అతను పట్టా చేసుకున్న విషయం మాకు తెలియక మేము ప్లాట్ వద్దకి వెళితే అక్కడ మా ప్లాట్ యొక్క హద్దు రాళ్ళను కూల్చి, మా ప్లాట్ చుట్టూ ఫెన్సింగ్ వేసి ఉందని వాపోయారు. ప్లాట్ల దగ్గరకి వెళ్లినివ్వకుండా తన అనుచరులతో మా మీదికి దాడులు దిగి భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆవేదన చెందారు. జనవరి 25న కూడా మేము మా ప్లాట్ దగ్గరికి వెళ్ళగా మా ప్లాట్ చుట్టూ ఫెన్సింగ్ వేసి ఉన్నందని, మేము అక్కడికి వెళ్తే అతను భోనగిరిలో అందుబాటులో లేడని, ఈ విషయాన్ని భోనగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో, కలెక్టర్, డీసీపీకిఫిర్యాదు చేయడం జరిగిందని, మాకు ఎక్కడ కూడా న్యాయం జరగకపోవడంతో సోమవారం బాధితులందరం కలిసి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కావున మాకు న్యాయం చేసి అక్రమణదారుడిపై చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగేంతవరకు వాళ్ళ పక్షాన పోరాడుతామని వడపర్తి గ్రామ స్థానికులు, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్ మద్దతుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో డివిఆర్ వెంచర్‌లో ప్లాట్ తీసుకున్న బాధితులు, సంధార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## సమ్మిడి పాండురంగారెడ్డి మృతి బాధాకరం

..ఎమ్మెల్యే బాలు నాయక్



చింతపల్లి,4మార్చి,(ప్రభాతవార్త:

సమ్మిడి పాండురంగారెడ్డి మృతి బాధాకరం అని, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలం కురంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పర్టీ సీనియర్ నాయకులు సమ్మిడి పాండురంగారెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన మృత దేహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, సంజీవరెడ్డి, యాదిగౌడ్, ముచ్చర్ల గిరి, ఎరుకల వెంకటయ్యగౌడ్, జాంగీర్, సదానందం, హరి లాలు నాయక్, రియాజ్‌పాషా, కాసారపు శ్రీను, గోవింద్, రవి, విజయకుమార్, వినోద్‌గౌడ్, గడియ గౌరారం ఎంపిటిసి గిరి, గడ్డం పురుషోత్తంరెడ్డి, లింగంపల్లి వెంకటయ్య, కొప్పుల శ్రీను, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గుర్రంపోడ్, మార్చి 04, (ప్రభాతవార్త:



పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని ఈనెల 11 నుండి ఇందిరమ్మ, ఇండ్ల నిర్మాణ కార్యక్రమం చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి, గాలి రవికుమార్, మండల పార్టీ అధ్యక్షులు తగుళ్ళ సర్వయ్య, మాజీ అధ్యక్షులు జాల సత్తయ్య, సూదిని జగదీశ్వర్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు కమతం జగదీష్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేడి వెంకన్న, ఓబిసి సెల్ అధ్యక్షులు కొత్త నాగరాజు, వలిసెట్టి వెంకటయ్య, బల్లుగిరి నగేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పేదరికాన్ని జయించిన సైదయ్య

చింతపల్లి,4మార్చి,(ప్రభాతవార్త:



మండలంలోని అర్జనాపురం గ్రామానికి చెందిన రైతుకూలి భవాండ్లపల్లి రాములు, యాదమ్మల కుమారుడు సైదయ్య చిన్నతనంనుండి పేదరికాన్ని అనుభవిస్తూ ప్రభుత్వ హాస్టల్లో ఉంటూ కష్టపడి చదివి ఎంబిఏ ఫైనాన్స్ పూర్తి చేశాడు. కడు పేదరికంలోనూ ఆత్మవిశ్వాసం కోల్పోకుండా గురుకుల అధ్యాపకుల నియామకానికి పరీక్ష రాసి ఉత్తీర్ణుడై టిజిటీ హిందీ అధ్యాపకునిగా ఎంపికయ్యారు. దీంతో అర్జనాపురం గ్రామంలో గ్రామస్తులు సైదయ్యకు తమతమ శుభాకాంక్షలు తెలిపారు.

## పోలియోరహిత సమాజానికి కృషి చేయాలి

...డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



**చింతపల్లి,4మార్చి,ప్రభాతవార్త:** పోలియో చుక్కలతో చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలని జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి పేర్కొన్నారు. సోమవారం విటి నగర్ పీహెచ్‌సి పరిధిలో జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షించి 0-5 సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేలా కృషి చేయాలని ఆదేశించారు. వారి వెంట విటినగర్ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి వంశికృష్ణ, హెచ్‌ఈ ఓ వెంకటాచారి, సూపర్వైజర్ అమృతమ్మ, ఏఎన్‌ఎం సరిత, ఆశా వర్కర్ లావణ్య ఉన్నారు.

## ఘనంగా ఎత్తపు మధుసూదన్ రావు జన్మదిన వేడుకలు

చండూరు రూరల్,4మార్చి,(ప్రభాతవార్త:



మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఐవ ఎగ్జిక్యూటివ్ మెంబర్ యత్తపు మధుసూదన్‌రావు జన్మదిన వేడుకలను సోమవారం తుమ్మలపల్లి గ్రామంలో బిఆర్ఎస్ యువజన నాయకుడు కాశమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. కాశమల్ల అనిల్‌కుమార్ మాట్లాడుతూ మధుసూదన్‌రావు ఊరికి చేస్తున్న సేవలను కొనియాడారు. రామలింగేశ్వర ఆలయానికి ఎకరం భూమి దానం చేసి, ఆలయ అభివృద్ధికి ఎంతో తోడ్పాటును అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటరమణ, స్థానిక యువ నాయకులు జక్కలి శివ యాదవ్, సాల్వాది ప్రభాకర్, కురుపాటి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మండల పూజ

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం మండల పూజా కార్యక్రమం నిర్వహించారు. గత నెల 22వ తేదీన అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు పురస్కరించుకొని సాంప్రదాయంగా మండల పూజా కార్యక్రమాన్ని జరుపుకున్నారు. అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఏర్పాటు చేసిన కలశంలోని వివిధ రకాల సుగంధ ద్రవ్య పానీయంతో శ్రీరామచంద్రునికి అదేవిధంగా సీత, లక్ష్మణుడు, ఆంజనేయస్వామి వారి అభిషేకం నిర్వహించి అష్టోత్తర పూజలు జరిపి, నూతన వస్త్రాలతో అలంకరింపజేసి ధూప దీప నైవేద్యాలతో పూజలు నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మంత్రోచ్ఛారణలు చేయగా పాల్గొన్న భక్తజనులు శ్రీరాముని నామస్మరణతో భజన పూజా కార్యక్రమాలు నిర్వహించగా ప్రాంతమంతా మార్మోగింది. అనంతరం ఆశీర్వచనం నిర్వహించారు. అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భందా రాజాపేట పట్టణంలో మండలంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలు శ్రీరామకృష్ణ సాయి మందిరంలో జరిపిన ప్రత్యేక పూజలు కార్యక్రమంలో పాల్గొన్న భక్తజనులందరికీ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. మహిళలు మంగళహారతులతో శ్రీ స్వామివారిని కొలిచారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

## నకిరెకంటి మొగులయ్య

<u>*నకిరేకల్, మార్చి4 ప్రభాతవార్త*</u>

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ ఎస్సీమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరెకంటి మొగులయ్య పిలుపునిచ్చారు. పట్టణ కేంద్రం లోని 13, 14 వార్డులలో సోమవారం మెగాబస్తీ సంపర్క్ అభినవ్ కార్య క్రమంలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రభుత్వ హయాంలో దేశం ఎంతో పురోగతి సాదించిందని, అభివృద్ధి చెందుతున్న దేశాలలో అన్నిటికంటే భారతదేశాన్ని అగ్రబాగాన నిలిపిన ఘనత మోడీకే దక్కిందని స్పష్టంచేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో 370 స్దానాలు బి.జె.పి కైవసం చేసుకుంటుదని, తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక సీట్లను సాధించి తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విశ్వర్మయోజన ద్వారా లబ్ధిపొందేవారు చేతివృత్తుల వారందరూ ఆన్లైన్లో ధరాఖాస్తు చేసుకోవాలని, భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా డాక్టర్.బూర



నర్సయ్యగౌడ్‌కు టికెట్ ఇవ్వడం పట్ల మొగులయ్య హర్శం తెలిపారు. భువనగిరి పార్లమెంటు ప్రజలు ఆయనను భారీ మెజార్టీతో గెటిపించాలని, మోడీ ప్రభుత్వంపై ప్రజలందరికీ పూర్తి విశ్వాసం ఉందని, మళ్లీ మోడీ ప్రబుత్వాన్నే కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దంతూరి సత్తయ్య, ముగ్గు నర్సింహ, బట్టె రమేష్, ముత్యాల స్వామి, గాదె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరి పొలాలను పరిశీలించిన సహాయ వ్యవసాయ సంచాలకులు రామారావు నాయక్

<u>*నకిరేకల్, మార్చి4 ప్రభాతవార్త*</u>



కేతేపల్లి మండల పరిధిలోని గుడివాడ గ్రామంలో ప్రస్తుత యాసంగి 2023 24లో సాగు చేస్తున్న వరి పొలాలను నకిరేకల్ సహాయ వ్యవసాయ సంచాలకులు రామారావు నాయక్ సందర్శించి ప్రస్తుతం తీసుకోవాల్సిన సస్య రక్షణ చర్యలు తెలియపర్చటం జరిగింది. ప్రస్తుతం వరి



పాలుపోసుకునే దశ నుండి గింజ ఏర్పడే దశలో ఉంది. వరిలో కాండంతొలుచు పురుగ గమనించటం జరిగింది. నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్.పి 1 గ్రా మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి లేదా క్లోరాంత్రినిలిప్రోలు 0.4, 4కెజీలు ఎకరం చొప్పున పిచికారి చేయాలి. అలాగే ప్రస్తుత పరిస్థితుల్లో అగ్గి తెగులు గమనించటం జరుగుతుంది. తరువాత మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి ఎరువులను తప్పనిసరిగా ఈపోస్ ద్వారానే అమ్మాలని ఆదేశించటం జరిగింది. ఎరువుల వాస్తవ నిల్వలకు ఈపోస్ మెషిన్ నిల్వలకు ఎలాంటి తేడా లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించటం జరిగింది. కార్యక్రమంలో ఏంఏఓ పురుషోత్తం, ఏఈఓ వీరేష్ పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న యువకుని అదుపులో తీసుకున్న పోలీసులు

<u>*చిట్యాల, మార్చి 4, ప్రభాతవార్త:*</u>

గంజాయి అమ్ముతున్న యువకుడిని పోలీసులు అదుపులో తీసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకున్నది. ఎస్ఐ సైదాబాబు తెలిపిన వివరములు ప్రకారం మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన రాపోలు రాజు దగ్గర గంజాయి ఉన్నదని పోలీసులకు పక్కా సమాచారం తెలియజేయడంతో రాజు ఇంటికి సిబ్బందితో కలిసి వెళ్ళారు. పోలీసులను చూసి పారిపోతున్న రాజును పట్టుకొని అడగగా చత్తీస్‌ఘడ్ నుండి గుర్తు



తెలియని వ్యక్తుల దగ్గర నుండి కొనుగోలు చేసి గ్రామంలోని యువకులకు అమ్మడానికి తీసు కొచ్చినట్లు ఒప్పు కున్నాడు. రాజును అదుపులోకి తీసుకొరి రిమాండ్‌కు తర లిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. గతంలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని సుకుమార్ జిల్లాలో 2022లో కూడా గంజాయి కేసు నమోదు అయినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నవీన్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రాబోవు వేసవి కాలానికి సన్నద్దంగా ఉండాలి - ఎంపిపి

<u>*నార్కట్‌పల్లి, మార్చి 4 ప్రభాతవార్త*</u>

రాబోవు వేసవి కాలంలో మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీలలో కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా మంచి నీటి సరఫరాతో పాటు శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నార్కట్‌పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయిత స్పెషల్ ఆఫీసర్లు మరియు పంచాయితీ కార్యదర్శులతో రివ్యూ మీటింగ్‌కు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు.ఎక్కడా కూడా మంచి నీటికొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.దోమలు ప్రబల కుండా శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో పని చేయాలని కోరారు.సమావేశానికి ఎంపిడిఓ కే.ఉమేశ్, తహశిల్దార్ వెంకటేశ్వర్లు, బి.సుధాకర్, ఇతర మండల స్థాయి అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.



# ప్రత్యేక అధికారిగా అంజిరెడ్డి

<u>*నార్కట్‌పల్లి, మార్చి 4 ప్రభాతవార్త*</u>



మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఉపకులపతికి ప్రత్యేక అధికారిగా అర్థశ్రాస్త ఆచార్యులు కొప్పుల అంజిరెడ్డిని నియమిస్తూ రిజిస్ట్రార్ అలువాల రవి ఉత్తర్వులు జారీ చేశారు.ఆయన ఒక సంవత్సరంపాటు ప్రత్యేక అధికారిగా సేవలందించనున్నారు.తన నిబద్ధత మరియు అంకిత భావంతో ఇప్పటికే సోషల్ సైన్సెస్ డీన్‌గా, ఆడిట్ సెల్ డైరెక్టర్‌గాను బాధ్యతలు నిర్వరిస్తున్న ఆయనను ఉపకులపతికి ప్రత్యేక అధికారిగా నియమించడం పట్ల సహ అధ్యాపకులు విద్యార్ధులు హర్షం వ్యక్తం చేశారు.తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించడం పట్ల ఆయన ఉపకుపతి గోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.




# కేతేపల్లి మండలంలో ప్రజాపాలన సేవా కేంద్రం ప్రారంభం

<u>*నకిరేకల్, మార్చి4 ప్రభాతవార్త*</u>




మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కేతేపల్లి యందు ప్రజా పాలన సేవా కేంద్రం సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం కేతేపల్లిలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గృహజ్యోతి మరియు మహాలక్ష్మి పథకం అమలు గురించి దరఖాస్తులు స్వీకరించనున్నారు. గృహజ్యోతి యందు జీరో బిల్లు రాని వాళ్ళు దరఖాస్తులు ఇప్పటి వరకు (71) దరఖాస్తులు తీసుకొనబడింది. ఇట్టి కార్యక్రమంలో ఎంపిపి పెరుమాళ్ళ శేఖర్, ఎంపిడిఓ శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌గా డి.సంధ్యారాణి

<u>*నార్కట్‌పల్లి, మార్చి 4 ప్రభాతవార్త*</u>

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం పరీక్షల విభాగంలో అడిషనల్ కంట్రోలర్ గా కంప్యూటర్ సైన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డి.సంధ్యారాణిని నియమిస్తూ ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి సూచనలమేరకు రిజిస్ట్రార్ అలువాల రవి ఉత్తర్వులు జారీ చేశారు.ఆమె ఈ పదవిలో ఒక సంవత్సరం పాటు కొనసాగుతారు.తన నియామకానికి సహకరించిన అధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# అంకితభావంతో విధులు నిర్వహించి అందరి మన్ననలను పొందాలి

<u>*నార్కట్‌పల్లి, మార్చి 4 ప్రభాతవార్త*</u>



అంకితభావంతో విధులు నిర్వహించి అటు పాలకుల నుండి ఇటు ప్రజల నుండి మంచి పేరు తెచ్చుకునే శక్తి సామర్థ్యాలను వీరబ్రహ్మేంద్ర స్వామి అందించాలని నూతనంగా నార్కట్‌పల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఉమేశ్ ను మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు కోరారు.సోమవారం ఆయనను ట్రస్ట్ సభ్యులు కలుసుకుని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఘనంగా సన్మానించి స్వామి వారి ఆశీర్వాదములు, ప్రసాదములను అందజేశారు.కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, దేవాలయ వ్యవస్థాపకులు పెందోట సోము, చైర్మన్ చొల్లేటి బ్రహ్మాచారి, వైస్ చైర్మన్ రమేష్, ప్రధాన కార్యదర్శిచొల్లేటి శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శి గడగోజు సత్యనారాయణ, అర్చకులు ఉత్తరపల్లి నర్సింహ్మాచార్యులు, దేవాలయ అర్చకులు అనంతాచార్యులు, ధర్మకర్తలు పాల్గొన్నారు.

# అలంకరణ ప్రాయంగా మారిన ప్రజాపాలన సేవా కేంద్రాలు

## ఆందోళనలో ధరఖాస్తుదారులు... ఆన్‌లైన్ నమోదుకు నోచుకుని ధరఖాస్తులు



గుండాల, ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజాపాలన సేవా కేంద్రాలు అలంకరణ ప్రాయంగా తయారయ్యాయి. సాంకేతిక లోపంతో నమోదుకు నోచుకోకుండా ధరఖాస్తులు పేరుకుపోతుండడంతో లబ్ధిదారులు తీవ్రగందరగోళానికి గురవుతున్నారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ స్కీంల భాగంగా జనవరి నెల 28 నుండి ఫిబ్రవరి 6 వరకు ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ గ్యారెంటీ స్కీంలలో ధరఖాస్తు చేసుకుని ప్రభుత్వం ఇటీవల అమలు చేసిన గృహలక్ష్మి, మహాలక్ష్మి పథకంలో తప్పిపోయిన లబ్ధిదారులకు మరో అవకాశం ఇవ్వాలనే మహోన్నత లక్ష్యంతో మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజాపాలన సేవా కేంద్రాలను ప్రారంభించింది. అటు పాస్‌వర్డ్, యూజర్ ఐడీ లేకపోవడంతో లబ్ధిదారుల నుంచి స్వీకరించిన ధరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేయకుండా ఫైల్‌లకే పరిమితం అయ్యాయి. కనీసం సిస్టం ఆపరేటర్‌లకు శిక్షణ కల్పించిన దాఖలాలు లేకపోవడంతో ప్రజా పాలన సేవా కేంద్రాల్లో విధులు నిర్వహించడానికి ఆపరేటర్‌లు సైతం తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ఇదిలా ఉండగా లక్షల సంఖ్యలో వచ్చిన ధరఖాస్తులను ప్రజాపాలనలో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ సమస్యలను పరిష్కరించేందుకు అడుగులు వేసిన అధికారులు మరోమారు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలలో సాంకేతిక సేవలు అందించడానికి నిర్లక్ష్యం చూపుతున్న తీరు పట్ల పలువురు లబ్ధిదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా లబ్ధిదారులు ధరఖాస్తులు ఇవ్వగానే ప్రజాపాలన సేవా కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బంది విధిగా రశీదులు ఇవ్వాల్సి ఉంది. కానీ ప్రస్తుతం జిల్లాలో ఏ ఒక్క లబ్ధిదారుడికి రశీదు ఇచ్చిన సంఘటనలు లేకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 17 మండలాల పరిధిలో గల మండల పరిషత్ కార్యాలయాల పాటు మున్సిపల్ కేంద్రాల్లో ఈ సేవా కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లాలో 3,11,415 మంది లబ్ధిదారులు గ్యాస్ కనెక్షన్‌ను ఉపయోగిస్తుండగా ప్రజాపాలనలో మహాలక్ష్మి పథకంలో భాగంగా 2,30,412 మంది సబ్సిడీ గ్యాస్‌కు ధరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 1,60,99 మంది లబ్ధిదారులకు మాత్రమే సబ్సిడీ గ్యాస్‌లో అర్హత సాధించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాల్లో ఏ మేరకు నెలకొన్న సాంకేతిక సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ఏ మేరకు అధిగమిస్తారో వేచి చూడాల్సిందే.

# శంభు లింగేశ్వర స్వామి శివరాత్రి జాతర ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లత



ప్రభాతవార్త, సూర్యాపేట: శంభు లింగేశ్వర స్వామి శివరాత్రి జాతర ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లత తెలిపారు. సోమవారం సాయంత్రం తన ఛాంబర్ నందు జాతరకు సంబంధించిన అధికారులు అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఎనిమిదో తారీకున నేరేడుచర్లలో జరిగే శివరాత్రి జాతరకు శాఖల వారీగా నిర్దేశించిన పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ అధికారి వి.వెంకటయ్య, మత్స్యశాఖ అధికారి రూపేందర్ సింగ్, రోడ్డు భవనాల శాఖ అధికారిని ప్రియదర్శిని, ఎంపీడీవో ఆలీ, ఆర్టీసీ డిఎం సురేందర్, తహసిల్దార్ జ్యోతి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# చుక్కేటి కత్వకు కొరవడిన మరమ్మత్తులు..!?

## మూసీలోకి వృధాగా వెల్తున్న నీరు..

## లక్కారం, చౌటుప్పల్ చెరువులకు మళ్లీ జలకళ వచ్చేనా!

ప్రభాతవార్త – చౌటుప్పల్

దశాబ్దాల ఉద్యమాల ఫలితంగా లక్షలు వెచ్చించి నిర్మించుకున్న చుక్కేటి కత్వకు మరమ్మత్తులకు మోక్షం లేక నేడు నిరుపయోగంగా మారింది. ప్రభుత్వాలు చుక్కేటి కత్వపై శీతకన్ను ప్రదర్శించడం.. ప్రజా ప్రతినిధులు దాన్ని పట్టించుకోకపోవడం ఫలితంగా నేడు గుట్టల ప్రాంతం నుంచి వచ్చే వర్షపు నీరంతా మూసీలోకి వెళ్తుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 50 వేల ఎకరాలు సాగులోకి వచ్చేందుకు దోహదపడే చుక్కేటి కత్వ పాలకుల నిర్లక్ష్యం, అలసత్వంతో ప్రయోజనం లేకుండా పోయింది. రూ.లక్షల నిధులతో నిర్మించిన కత్వకు నిర్వాహణ లోపం, మరమ్మత్తుల లేమి, భవిష్యత్తుపై దూరదృష్టి లేకపోవడం, నిర్మాణంలో నాణ్యత లోపించడం ఫలితంగానే నేడు చుక్కేటి కత్వ ఆనవాళ్లు కరువౌతున్నాయి. రూ. 30 లక్షలు వెచ్చిస్తే 50 వేల ఎకరాల భూములు సాగులోకి రావడమే కాకుండా పరోక్షంగా రెండు మండలాల్లో భూగర్భ జలాలు ఇనుమడించేందుకు దోహదపడుతుంది. ఈ విషయాన్ని అన్ని రాజకీయ పార్టీలు గత 20 ఏళ్ల క్రితం నాటి ప్రభుత్వం దృష్టికి తెచ్చినా ప్రయోజనం లేకుండా పోయింది. దీనిపై కనీస సమాచారం తెప్పించుకుని కత్వ నిర్మాణంపై దృష్టి సారించే నాధుడే లేక రైతుల గగ్గోలు నిరుపయోగంగా మారింది. గత 28 ఏళ్ల క్రితం రాజకీయాలకు అతీతంగా సాగిన ఉద్యమం ఫలితంగా స్వర్గీయ ఎలిమినేటి మాదవరెడ్డి చుక్కేటి కత్వ కోసం రూ.30 లక్షలను మంజూరు చేశారు. చుక్కేటి కత్వ ఎగువ భాగం నుంచి వచ్చే నీటిని చిన్న మూసీలోకి వెళ్లకుండా అడ్డుకట్ట వేసి శేషరాజుకుంట, మల్కాపురం, ఖైతాపురం, లక్కారం, చౌటుప్పల్ చెరువుల్లోకి నీటిని మళ్లించేందుకు ప్రణాళికను రూపొందించారు. దీంతో పాటు దేవలమ్మ నాగారం, తంగడపల్లి చెరువుల్లోకి నీటిని మళ్లించేందుకు కూడా ప్రత్యామ్నాయ ఆలోచనలు చేశారు. చుక్కేటి కత్వ నుంచి వచ్చే నీటిని సద్వినియోగపర్చుకుంటే సుమారు 20 గ్రామాల్లో పూర్తిగా భూగర్భ జలాలు ఇనుమడించి శాశ్వతంగా తాగు, సాగునీటి సమస్య పరిష్కారానికి దోహదపడుతుంది. దీన్ని పరిగణలోకి తీసుకుని మంజూరు అయిన రూ.30 లక్షలతో చుక్కేటి కత్వ నుంచి కాలువను తీశారు. శేషరాజుకుంట, మల్కాపురం, ఖైతాపురం వరకు కాలువ ద్వారా నీటిని మళ్లించారు. ఇక ఆ ఏడు కురిసిన వర్షాలతో చెరువులన్నీ నిండిపోయాయి. చుక్కేటి కత్వ నుంచి వచ్చే నీరు పొంగి పొర్లింది. ఉద్యమ ఫలితంగా నెరవేరిన చుక్కేటి కత్వ కల నెరవేరిందనుకున్నారు. కానీ నాటి ఇంజనీర్లల్లో భవిష్యత్తు ఆలోచన కొరవడటం, శాశ్వత ప్రాతిపదికన కాలువ నిర్మాణం చేపట్టకపోవడంతో కత్వ నుంచి నీరు అడుగు ముందుకు రాకుండా పోయింది. అనేక సార్లు మరమ్మత్తులు చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. కాలువ తీసిన వ్యత్యాసం రెండు, మూడు ఫీట్లకు మించకపోవడం, ఎగువ భాగం నుంచి వచ్చే నీటి ప్రవాహ వేగానికి చుక్కేటి కత్వ క్రాసింగ్ వద్దే కట్ట తెగిపోయింది. పలు పర్యాయాలు కట్టకు మరమ్మత్తులు చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. వచ్చే నీటి ప్రవాహానికి తగ్గ సామర్థ్యం కాలువలో లేకపోవడం వల్ల కట్ట తెగిపోయి నీరంతా చిన్నమూసీలోకే యధావిధిగా వెళ్లిపోతుంది. కత్వ కోసం వెచ్చించిన రూ.లక్షలు బూడిదలో పోసిన పన్నీరు అయింది. ప్రాజెక్టుల కోసం రూ.లక్షలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం అందుబాటులో ఉన్న నికరమైన




వరదను సద్వినియోగపర్చుకుని పరిస్థితి లేకుండా పోయింది. నాడే కేవలం రూ.50 లక్షలు వెచ్చిస్తే చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం మండలాల్లోని అధిక భాగం నీటి సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉంది. దండుమల్కాపురం, కొయ్యల గూడెం, డి.నాగారం, ఖైతాపురం, ఎల్లగిరి, చౌటుప్పల్, లక్కారం, తంగడపల్లి, నర్సేల్, గుడిమల్కాపురం, గుజ్జ తదితర గ్రామాల్లోని చెరువుల్లోకి నీరు వెళ్లే అవకాశాలున్నాయి. ఫలితంగా భూగర్భ జలాల మట్టం ఉన్న ఫలంగా పెరిగేందుకు దోహదపడుతుంది. వర్షాభావంతో అల్లాడుతున్న ఈ ప్రాంతానికి కురిసిన వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు ప్రతి పల్లెలో చెరువులు ఉన్నాయి. కానీ చెరువుల్లోకి వచ్చే చుక్కేటి కత్వ లాంటి వరద కాల్వల నిర్మాణాలపై దూరదృష్టి లోపించడంతో నీరంతా వృధాగా మూసీలోకి వెళ్తుంది. చుక్కేటి కత్వకు ఏర్పడిన గండ్లు, కాలువ విస్తీర్ణాన్ని పెంచడం, నిధుల కేటాయింపు, చుక్కేటి కత్వ కాలువ ఇరువైపుల ఆర్‌సిసి వాల్ నిర్మాణం చేపట్టాలని ప్రజలు వందల సార్లు వినతిపత్రాలను సమర్పించారు. గతంలో పోటీపడి నేతలు ప్రత్యక్షంగా చుక్కేటి కత్వను సందర్శించి పరిశీలించారు. కానీ నేడు అది తీపి గుర్తుగానే మిగిలింది. నేటి వరకు ఏ ఒక్కరు పట్టించుకునే పాపాన పోవడం లేదు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధులు మంజూరు చేయించేందుకు బలమైన నాయకులు లేకపోవడంతో తీవ్ర లోటుగా మారింది. ప్రభుత్వం ఏదైనా మంజూరు చేస్తే తప్పా దాని గురించి పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఇప్పటికైనా ప్రభుత్వం చుక్కేటి కత్వపై దృష్టి సారించాలని, సుమారు రూ.కోటి మంజూరు చేస్తే ప్రధానంగా ఈ ప్రాంతంలో సాగునీటి సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉంది. వర్షాకాలంలోనే కనీసం కాలువ నిర్మాణం చేపడితే ఎగువ భాగం నుంచి వచ్చే నీరు చెరువుల్లోకి చేరి భూగర్భ జలాలు ఇనుమడించే అవకాశం ఉందని, ఈ ప్రాంతానికి చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే, స్థానిక ప్రజా ప్రతినిధులు దీనిపై దృష్టి సారించాలని రైతాంగం డిమాండ్ చేస్తుంది.

# దయనీయమైన దిక్కుతోచని పరిస్థితుల్లో రైతాంగం

## ప్రభుత్వం స్పందించకుంటే రైతులకు ఆత్మహత్యలే శరణ్యం

## సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



నల్గొండ , మార్చి 4, ప్రభాతవార్త: నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎటు చూసిన కరువు విలయ తాండవం చేస్తోందని బోర్లు ఇంకిపోయాయని, చెరువులు ఎండిపోయాయని సిపియం రాష్ట్రకార్యదర్శి జూలకంటి రంగారెడ్డి, సిపియం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుదాకర్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. 50శాతం పంటలు చేతికి వచ్చే సమయంలో ఎండిపోతున్నాయని, దయనీయమైన దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కరువుతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ హరిచందన దాసరికి సిపియం బృందం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీళ్ల లేక బోర్లు వేయించుకున్న కూడా నీళ్లే అందే పరిస్థితి లేదన్నారు. నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారా చెరువులను నింపితే నల్గొండ, దేవరకొండ,నకిరేకల్ ప్రాంతాల్లో పంటలు కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నీటి విడుదలకు ముందుకు రావడం లేదని ఆరోపించారు. ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం కదిలి రెవెన్యూ,వ్యవసాయ శాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి పంట నష్టం ప్రాంతాల్లోపర్యటించి నష ఒట వివరాలను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రైతులు కోలుకోలేని పరిస్థితి ఉందని కలెక్టర్‌కు వివరించామని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకువెళ్లాలని తెలిపినట్టు పేర్కొన్నారు. వినతి పత్రం అందించిన వారిలో సిపియం నాయకులు కందాల ప్రమీల, సయ్యద్ పాశం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, వి.వెంకటేశ్వర్లు, ఎండి సలీం,పి.నర్సి రెడ్డి, కుంభం కృష్ణారెడ్డి, తుమ్మల పద్మ, వరలక్ష్మి,పాదూరి గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

మోతె,4మార్చి,ప్రభాతవార్త: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పని చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అభివృద్ధి పనులు,సమస్యలపై అధికారులు,ప్రజా ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ప్రజలనుండి విజ్ఞప్తులను స్వీకరించి అక్కడే ఉన్న సంబందిత అధికారులతో మాట్లాడి పలు సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఆర్అండ్‌బి పరిధిలోని సింగిల్ లైన్ రోడ్లను డబుల్ లైన్ రోడ్లుగాను,రోడ్ల మరమ్మత్తులకుగాను 10 రోడ్లను రూ.76.50 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. అదేవిదంగా ఏడు చోట్ల హైలెవెల్ బ్రిడ్జిల నిర్మాణానికి రూ.36 కోట్లతోనూ ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు.పంచాయతీ రాజ్ పరిధిలోని 48 బిటి రోడ్ల పునర్నిర్మాణానికి 72.77 కోట్లతోనూ, 110 కొత్త బిటి రోడ్ల నిర్మాణానికి రూ.237 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు.అనంతరం మోతెలో స్వస్తిక్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించారు.ఇటీవల ప్రత్యర్థుల దాడిలో తీవ్రంగా గాయపడిన మోతెకు చెందిన దోసపాటి నాగయ్యను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి,ఎంపిపి ముప్పాని ఆశ,జడ్పీటిసి పి.పుల్లారావు, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, మాల్సూనాయక్,సామ చిన వెంకటరెడ్డి, దోసపాటి చిరంజీవి,ఆర్వపల్లి గణేష్, గుండాల నవీన్,తండు సంజీవ,అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.



# అధికారం ఉన్నవారికి మున్సిపల్ వాటర్ ట్యాంకులా?



## పేదవారంటే నిర్లక్ష్యమా?

హాలియా, మార్చి 04,(ప్రభాతవార్త):

గత ఐదు రోజులుగా నీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతుంటే మున్సిపల్ సిబ్బంది మాత్రం ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామంటూ ప్రచారం తప్ప సామాన్య ప్రజానీకాన్ని ఏమాత్రం పట్టించుకోవడం లేదు కేవలం రాజకీయ బలం హోదాలు ఉన్న వారి ఇండ్లకి ఒకటి రెండు మూడు ట్యాంకులను వినయంగా వెళ్ళి సరఫరా చేస్తున్నారు. సామాన్య ప్రజానీకం అడుగుతే మాత్రం మీకు తర్వాత తెచ్చి ఇస్తామని మోసపు మాటలు చెప్పి వెళ్ళిపోతున్నారు. ఈ విషయంపై ప్రజలు బహిరంగంగానే డబ్బులు తీసుకొని సరఫరా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

### కౌన్సిలర్లు ఉన్నారా? లేరా?

నందికొండ మున్సిపాలిటీలో గత ఐదు రోజుల నుండి మోటార్లు పాడైనవని చెప్పినప్పటికీ ఏ ఒక్కరూ స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. మున్సిపాలిటీ వారి వారి వార్డులో తిరిగి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగిన పాపాన పోలేదు. దీంతో ప్రజలకు మున్సిపాలిటీపై ఉన్నదా లేదా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కృష్ణా నదిపై నిర్మించిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు చెంతనే ఉన్న నందికొండ మున్సిపాలిటీలో తాగునీటి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి సరఫరా చేసే ఫిల్టర్ హౌస్‌లో మోటార్లు చెడిపోవడంతో కాలనీలకు నీళ్ళు రావడం లేదు. పైలాన్ కాలనీలో మూడు రోజులుగా నీటి సరఫరా లేకపోవడంతో ట్యాంకర్ల ద్వారా అందిస్తున్నారు. దాంతో బిందెలు, డ్రమ్ముల్లో నీటిని పట్టుకొనే దుస్థితి ఏర్పడింది. దాంతో గత ఉమ్మడి రాష్ట్రంలోని పరిస్థితులు మళ్ళీ కనిపిస్తున్నాయి. నందికొండ మున్సిపాలిటీలోని పైలాన్ కాలనీలో ఏర్పాటు చేసిన ఫిల్టర్ హౌస్ ద్వారా హిల్‌కాలనీ, పైలాన్ కాలనీలకు నీటి సరఫరా అవుతుంది. తరుచూ ఫిల్టర్ హౌస్‌లో మోటార్లు, పంపులు పాడైపోవడంతో రెండు, మూడు రోజులకొకసారి నీటి సరఫరా నిలిచిపోతున్నది. తాజాగా పైలాన్‌కాలనీకి నీటిని సరఫరా చేసే పంపు పాడైపోగా దానిని ఎన్నెస్పి అధికారులు మరమ్మత్తులు చేయించినా బాగు కాలేదు. దాని స్థానంలో నూతనంగా రూ. 1.60లక్షలతో పంపును ఏర్పాటు చేయాల్సి ఉండగా ఎన్నెస్పి, మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. ఐదు రోజులుగా నీళ్ళు లేక జనం అల్లాడుతున్నారు. మున్సిపల్ అధికారులు ట్యాంకర్ల ద్వారా నీటిని కాలనీలకు అందిస్తున్నా అవి సరిపోవడం లేదు. ఇదే అదునుగా మున్సిపల్ ట్యాంకర్ల డ్రైవర్లు రూ. 500 ట్యాంకర్ నీటిని అమ్ముకుంటూ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. దాంతో ప్రజలకు నీళ్ళు అందక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అధికారులు, నాయకులు ఉన్న వీధిలోకే మాత్రమే నీటి సరఫరా ట్యాంకర్ల ద్వారా జరుగుతుంది. మిగిలిన కాలనీ వాసులకు నీటిని ట్యాంకర్ల ద్వారా సప్లై చేయాలంటే నీరు అయిపోయిందని అబద్దాలు చెప్పి ఆ నీటిని అధికారులు నాయకుల అనుచరులకు సప్లై చేస్తున్నారు. నందికొండ మున్సిపల్ కమీషనర్‌కు నీరు ట్యాంకర్ల ద్వారా సప్లై కావడం అనే విషయాన్ని తెలియజేయగా నేను పంపిస్తానని అన్నారు. కానీ వాటర్ ట్యాంకర్లను పంపించలేదు. సూపర్వైజర్‌గా పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బంది ట్రాక్టర్‌ను తీసుకువచ్చి వాటర్ సప్లై వారు పిలిచారని నిండు నీటితో తెచ్చిన వాటర్ ట్యాంకర్లను తిరిగి తీసుకొని వెళ్ళారు. వదో వార్డు కాలనీ వారు కాళీ బిందెలతో ఎదురుచూస్తున్నారు. ఐదు రోజుల నుండి నీరు లేకపోవడంతో కాలనీ వారు నానా ఇబ్బందులు పడుతున్నారు. ట్రాక్టర్లకు డీజిల్ లేదని మేమేం చేస్తామని మున్సిపల్ అధికారులు అనడం విడ్డూరంగా ఉంది. ప్రతి రోజు జీవితంలో మనిషికి అవసరమైనటువంటి కనీస నీటి వసతిని కూడా అందించని మున్సిపాలిటీ మాకు అవసరమా? గత పాలకులు చేసిన తప్పిదాలను ఈ ప్రభుత్వంలోని అధికారులు నాయకులు అలాగే ప్రవర్తిస్తున్నారు. ప్రజలకు న్యాయం చేసేవారు ఎవరా అని సాగర్ ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు? ఇకనైనా అధికారులు, నాయకులు సాగర్ ప్రజల కనీస అవసరాలను తీర్చాలని అవసరం ఉన్నదని అంటున్నారు.

### విశ్రాంతి ప్రధానో పాధ్యాయులు రాములు

నాగార్జునసాగర్‌లో ఎండాకాలం రాకముందే నీటి ఎద్దడి రావడం ఇబ్బందికరం, ఏప్రిల్ మేనెలలో ఇంకా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి దీని అధికమించడానికి అధికారులు నాయకులు ముందస్తుగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను.

# ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు దాతల సేవలు అభినందనీయం

ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి



హాలియా, 4మార్చి,(ప్రభాతవార్త):

ప్రభుత్వ పాఠశాలల పటిష్ఠత,మౌళిక వసతుల కల్పనకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయం అని నాగార్జున సాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కంపసాగర్ ఆదర్శ పాఠశాల ఆవరణలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ సహకరంతో రూ. 2.22 కోట్ల వ్యయంతో నిర్మించిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డితో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన, మెరుగైన విద్యను అందించి సమాజం గర్వించే విద్యార్థులను తయారు చేయాలన్నారు.ప్రభుత్వ విద్యను,ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం నిపుణులతో విద్యా కమీషన్ ఏర్పాటు చేస్తుందన్నారు.అనంతరం ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ సొంత భవనాలు లేని ప్రభుత్వ పాఠశాలలకు భవన నిర్మాణానికి ముందుకు రావడం పట్ల డాక్టర్ రెడ్డి యాజమాన్యాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, ఎంపిపి అనుముల పాండమ్మ,జడ్పీటిసి ధనావత్ భారతి, ప్లాంట్ ఇన్చార్జ్ కృష్ణారావు, వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య,డిసిడివో సరిత,మండల ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి,ధనావత్ భాస్కర్ నాయక్,నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి,ఎంఈవో బాలాజి నాయక్, పాఠశాల ప్రత్యేక అధికారిణి విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం:

మండల కేంద్రంలోని ప్రస్తుతం ఉన్న 8ఎంఏ సామర్థ్యాల సబ్ స్టేషన్‌కు అనుబంధంగా 5ఎంఏ అదనపు సామర్థ్యంతో రూ. 1.45 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన సబ్ స్టేషన్‌ను సోమవారం ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన,మెరుగైన విద్యుత్‌ను అందించేందుకు అదనపు సామర్థ్యంతో ఈ సబ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో గృహ,వ్యవసాయ,వ్యాపార,వాణిజ్య వినియోగం డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా ఉంటుందని అన్నారు. ఎలాంటి అపోహలకు ఆస్కారం లేకుండా విద్యుత్‌ను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజనల్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు,హాలియా అదనపు డివిజన్ ఇంజనీర్ రవీందర్‌రెడ్డి, ఏఈ రవీందర్‌రెడ్డి,తదితరులు ఉన్నారు.

# జోరుగా సాగుతున్న మట్టి దందా..

## అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో దళారుల ఇష్టారాజ్యం

నూతనకల్, 4మార్చి,(ప్రభాతవార్త):

సహజ సంపదపై అధికారుల దృష్టి లోపించడంతో పచ్చగా నిండుగా కనిపించాల్సిన మండల పరిధిలోని కొండలు గుట్టలు రోజు రోజుకూ కనుమరుగవుతున్నాయి.వాటి ఆధారంగా జీవిస్తున్న వృన్యప్రాణులకు సైతం నిలువ నీడ లేకుండా పోతుంది.మండల పరిధిలోని వెంకేపల్లి,యడవెల్లి గ్రామాల మధ్యగల సుమారు 80ఎకరాల్లో గుట్టలు వ్యాపించి ఉన్నాయి.ఇందులో 55నుండి 60 ఎకరాలలో ప్రభుత్వ భూమి ఉన్నట్లు అంచనా,కాగా నల్లరాయితో పచ్చని చెట్లతో,తీగ మొక్కలతో అల్లుకుపోయి ఉన్నదని,దీనివెంట వెంకేపల్లి గ్రామానికి చెందిన నిరుపేదలకు ప్రభుత్వం అందించిన సుమారు 7ఎకరాల భూమి ఉంది.అదే సర్వే నెంబరులో మరో నలుగురు రైతులకు 5 ఎకరాల పట్టా భూమి ఉంది.ఎడవెల్లి గ్రామానికి చెందిన యాదవులకు సుమారు 20 ఎకరాల సీలింగ్ భూమి ఉందని, ఇందంతా వర్షాధార పంటల సాగుకు అనుకూలమైన భూమి కాగా,గ్రామాల్లో రెవెన్యూ సిబ్బంది లేకపోవడంతో అక్రమార్కుల కన్ను పడి వెంకేపల్లి వైపు గుట్టలపై పట్టా కలిగిన రైతులకు సాగు భూమి చేస్తామని మాయ మాటలు చెప్పి కొందరు మట్టి దందా మొదలు పెట్టి వారానికి ఒకరు చొప్పున మట్టిని అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. తద్వారా యంత్రాలతో ఇష్టారీతిగా గుట్టలను తవ్వేస్తుండటంతో అందులో దాక్కున్న వృన్య ప్రాణులు పారిపోతు రైతుల పంట పొలాలను,చేలను నాశనం చేస్తున్నాయి.మట్టిని తరలించడానికి ఎస్సారెస్పీ కాలువను సైతం పూడ్చివేసి దళారులు రహదారిని ఏర్పాటు చేసుకొని దందాలు కొనసాగిస్తున్నారు.మట్టి తరలించడానికి గ్రామ పంచాయతీ,రెవెన్యూ,భూగర్భజల వనరులు, అటవిశాఖ అధికారులనుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉండగా, ఎలాంటి అనుమతులు లేకుండా గుట్టు చప్పుడు కాకుండా మట్టి దందా చేస్తూ లక్షలు ఆర్జిస్తున్నారని పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు,రైతులు ఆరోపిస్తున్నారు.రెవెన్యూ అధికారులు స్పందించి సర్వే చేసి గుట్టపైన ప్రభుత్వ భూముల చుట్టూ హద్దురాళ్ళు పాతించాలని రైతులు కోరుతున్నారు.హద్దులు గుర్తించి రాళ్ళు పాతించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.వెంటనే క్షేత్ర పరిశీలన చేసి ప్రభుత్వ భూమిని ఆక్రమించకుండా, మట్టి దందా చేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామాల గుండా మట్టి టిప్పర్లు ఇష్టానుసారంగా తిరుగుతుండటంతో గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు,రోడ్డు వెంట వెళుతున్న ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు స్పందించి ఇట్టి మట్టి దందాను అరికట్టి రైతులకు,ప్రజలకు, ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.




# అలయ అభివృద్ధికి కృషి - మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి

## అలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

హాలియా, మార్చి 04, ప్రభాతవార్త):

అలయ అభివృద్ధికి నూతన పాలక మండలి సభ్యులు కృషి చేయాలని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పేరూరు గ్రామంలోని శ్రీస్వయం భూసోమేశ్వరస్వామి అలయ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పేరూరు గ్రామంలోని ప్రాచీన అతి పురాతనమైన శివాలయానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. పాలక మండలి సభ్యులు అలయ అభివృద్ధికి తోడ్పాటునందించాలని సూచించారు. అనంతరం అలయ ఈవో వెంకటనారాయణ నూతన చైర్మన్ రిక్కల కొండారెడ్డితో పాటు పాలక మండలి సభ్యులు చెన్నబోయిన శ్రీనయ్య, దుండిగల పెద్ద నర్సింహ్మ, యడవెల్లి సునిత, జానపాటి వెంకన్న, కొండోజు సైదాచారి, అంగోతు పాందునాయక్, అలయ పూజారి గంగాపురం రాకేష్‌శర్మలతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన పాలక మండలి సభ్యులను అలయ కమిటీ అధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్నాటి లింగారెడ్డి, మలిగిరెడ్డి లింగారెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కాకునూరి పెద్ద నారాయణ, కుందూరు వెంకట్‌రెడ్డి, రావుల చిన్నభిక్షం, ఎంపీపీ పేర్ల సుమతి పురుషోత్తం, శాగం పెద్దిరెడ్డి, రిక్కల వెంకట్‌రెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, అలుగుల రమణారెడ్డి, అలుగుల బ్రహ్మారెడ్డి, రావుల శ్రీనివాస్, కాంసాని సాంబశివారెడ్డి, పోశం శ్రీనివాస్‌గౌడ్, రావుల రాంబాబు, ముజ్జా శ్రీహరి, మస్తాన్‌రావు, చెరుకూరి కిరణ్, రిక్కల రామకృష్ణారెడ్డి, నిమ్మల లక్ష్మారెడ్డి, కోటా నాగిరెడ్డి, మాలె శ్రీనివాసరెడ్డి, రిక్కల సుధాకర్‌రెడ్డి, కూన్‌రెడ్డి కృష్ణారెడ్డి, గొడపర్తి ప్రసాదరావు, మధుకూరి రాంమోహన్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, శోభన్‌బాబు, బాలునాయక్, అన్వర్ తదితరులు ఉన్నారు.





# మెరుగైన విద్యుత్ అందించడంలో లైన్‌మెన్ల పనితీరు స్ఫూర్తిదాయకం

## -విద్యుత్ సిబ్బందికి ఘనంగా ఆత్మీయ సన్మానం

*మిర్యాలగూడ, రూరల్‌మార్చి 4 (ప్రభాతవార్త)*

జాతీయ లైన్‌మెన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మిర్యాలగూడ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న పలువురు లైన్‌ఇన్స్‌పెక్టర్లు, లైన్‌మెన్లను లయన్స్‌క్లబ్ మిర్యాలగూడ, మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్‌ల ప్రతినిధులు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కర్నాటి రమేష్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), ఉపాధ్యక్షులు గంట సంతోష్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన విద్యుత్ అందించడంలో లైన్‌మెన్‌ల పనితీరు స్ఫూర్తిదాయకమని, వారిని విద్యుత్ శక్తి మాన్‌లుగా కీర్తించారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు మారం శ్రీనివాస్(లైన్‌ఇన్స్‌పెక్టర్), విద్యుత్ సిబ్బంది సోమాచారి,



రామచందర్, శ్రీరాములు, మోతిలాల్, జనార్థన్, సీతారాములు, నరేందర్‌రెడ్డి, శ్రీధర్, చాంద్‌పాషా, అంజనేయులు, వెంకటేశ్వర్‌రావు, అవుల కృష్ణ, గాలిబ్, సురేందర్‌రెడ్డి, వెంకటరత్నం, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో మంచి నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు

*నేరేడుచర్లటౌన్ మార్చి 4 (ప్రభాతవార్త)*

ప్రస్తుత వేసవికాలంలో మంచినీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తె.వ్య.కా.సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు కోరారు. ఆయన సోమవారం నేరేడుచర్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేరేడుచర్ల మండలంలోని పులగంబండతండాగ్రామపంచాయితీ పరిధిలో 4 తండాలలో తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొని ఉందని, కనీసం తాగడానికి నీళ్ళు లేని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే మండల అధికారులు మొత్తం పులగంబండతండాను సందర్శించి కొత్తగా బోర్లువేసి నీళ్ల సమస్య లేకుండా చూడాలన్నారు. అవసరం అయితే నేరేడుచర్ల నుం చి ట్యాంకర్ల ద్వారా మనుషులకు, పశువులకు తాగునీరు సరఫరా చేయాలని స్థానిక పంచాయితీరాజ్ కార్యదర్శి అందుబాటులో ఉండి ఎప్పటికపుడు నీటి



పర్యవేక్ష ణ చేయాలని కోరారు. మండలవ్యాప్తంగా నీటి ఎద్దడి ఉన్న గ్రామాలు గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా మంత్రి జోక్యం చేసుకొని సాగర్ జలాలతో చెరువులు నింపితే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదని ముఖ్యమంత్రి, నీటిపారుదలశాఖ మ ంత్రి చొరవ తీసుకొని ఆదుకోవాలని కోరారు. మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పాలకవీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ల జానయ్య, నేరేడుచర్ల పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, వ్య.కా.సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావుల సత్యం, మహిళ సమాఖ్య జిల్లా వరి ంగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను,మంగమ్మ పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి దేవాలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి

*మిర్యాలగూడ, రూరల్‌మార్చి 4 (ప్రభాతవార్త)*

హుజూర్‌నగర్ పట్టణంలో శ్రీపార్వతి భీమలింగేశ్వరస్వామి దేవస్థానంలో మహ శివరాత్రి సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ చైర్మన్ బెల్లంకొండ అమర్‌గౌడ్ అన్నారు. సోమవారం స్థానిక శివాలయంలో జరిగిన శివాలయ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బెల్లంకొండ అమర్‌గౌడ్ మాట్లాడుతూ ఈనెల 8న మహా శివరాత్రి సందర్భంగా దేవాలయంలో ఉదయం 4 గం.లనుండి స్వామి వారి పూజా కార్యక్రమాలు మొదలై రాత్రి 11 గం.లకు లింగోద్భవ సమయంలో స్వామివారికి అభిషేకములు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం తెల్లవారుజామున శ్రీపార్వతి భీమలింగేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఈ పూజా



కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయఈవో కొండారెడ్డి, ధర్మకర్తలు శీల ం సైదులు, పెద్ది పుష్ప, చికోళ్ల శ్రీనివాసచారి, బొప్పని రాజు, అఫిషియో మెంబర్ రెంటాల రవిశర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి పోలియో చుక్కలు

*గరిడేపల్లి,మార్చి 4 (ప్రభాతవార్త)*

మండలంలోని గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో వైద్య బృందం సోమవారం ఇంటింటికి తిరిగి చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలియో చుక్కలు వేసే కేంద్రాలకు రాని వారిని గుర్తించి ఇంటివద్దనే పోలియో చుక్కలను వేస్తున్నారు. పోలియో రహిత సమాజాన్ని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈకార్యక్రమాన్ని ప్రజలందరు విజయవంతం చేయాలని వారు కోరారు. మరో రెండు రోజుల పాటు ఇంటింటి కార్యక్రమాన్ని నిర్వహించి వందశాతం లక్ష్యాన్ని పూర్తిచేయనున్నట్లు వారు తెలిపారు. గరిడేపల్లి ఆరోగ్యకేంద్రం పరిధిలో 2327మంది చిన్నారులను గుర్తించగా ఇప్పటివరకు 2284మంది చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేయటం జరిగిందని దీంతో 98.15శాతం



పూర్తియినట్లు తెలిపారు. మిగిలిన వారికి కూడా పోలియో చుక్కల మందును వేసి లక్ష్యం పూర్తిచేసేందుకు కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో వైద్యాధికారి వి.నరేష్, సిఎచ్‌వో టి.నర్సింహా, పిఎచ్‌ఎన్ ప్రమీల,ఎఎన్‌ఎమ్ అంజలి, ఆశా వర్కర్లు అంజమ్మ, ఉపేంద్రతో పాటు వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానాలు

*హుజూర్‌నగర్ అర్బన్ మార్చి 4 (ప్రభాతవార్త)*

మద్యం సేవించి వాహనాలు నడపటం, ఇసుకను అక్రమంగా రవాణాలాంటి పలు నేరాలకు పడిన వివిధ వ్యక్తులకు సోమవారం హుజూర్‌నగర్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ జరిమానాలు విధించారు. నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 14మంది వ్యక్తులకు, చింతలపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇద్దరు వ్యక్తులకు గరిడేపల్లి పరిధిలో ఇద్దరు వ్యక్తులకు, హుజూర్‌నగర్ పరిధిలో 5గురు వ్యక్తులకు, మేళ్లచెర్వు స్టేషన్ పరిధిలో 5గురు వ్యక్తులకు మద్యం సేవించి వాహనాలు నడుపుతు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పోలీసులకు పట్టుబడ్డారు. అలాగే చింతలపాలెం మండలంలో ఇద్దరు వ్యక్తులు అక్రమంగా ఇసుక రవాణా జరుపుతుండగా పట్టుబడ్డారు. వీరందరిపై ఆయా పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐలు కేసులు నమోదు చేసి కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చగా 28వేల రూపాయలను జరిమానా విధించారు. జరిమాన చెల్లించనట్లయితే మూడురోజుల పాటు సాదారణ జైలుశిక్ష అనుభవించాలని జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ తీర్పు వెల్లడించారు.





## వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

### -మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ భార్గవ్

*మిర్యాలగూడ, రూరల్‌మార్చి 4 (ప్రభాతవార్త)*

మిర్యాలగూడ పురపాలక పరిధిలో అస్తిపన్ను బకాయిల మీద విధించే వడ్డీపై 90శాతం రాయితీని పట్టణ ప్రజలు ఈనెల 31 వరకు సద్విని యోగం చేసుకోవాలని మి ర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కోరారు. సోమవారం ఆయన మాట ్లాడుతూ మున్సిపాలిటీలో అస్తి పన్నులపై 90శాతం రాయితీ ప్రకట ించిందని, రాయితీని భవనాల



యాజమానులు సద్వినియోగం చేసుకో వాలన్నారు. మున్సిపల్ పరిధిలో సుమారు 16 కోట్ల రూపాయలు అస్తిపన్నులు బకాయిలున్నాయని, వాటిలో రూ.8.20కోట్ల మేర వడ్డీల రూపంలోనే ఉన్నాయన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో కేవలం ర.82లక్షలు మాత్రమే వడ్డీ వస్తుందని, అస్తి పన్ను వసూలు కోసం అరుగురు బిల్‌కలెక్టర్లు వార్డుల్లో తిరుగుతున్నారని, అదనపు సిబ్బందిని నియమించనున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

## ౯౦ క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

### ఎస్ఐ రవికుమార్

*మిర్యాలగూడ, రూరల్‌మార్చి 4 (ప్రభాతవార్త)*

దామరచర్ల మండలంలోని వాడపల్లి సరిహద్దు చెక్‌పోస్టు వద్ద సోమవారం తెల్లవారుజామున అంధ్రాకు అక్రమంగా డిసిఎంలో తరలిస్తున్న 90 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఇరుగు రవికుమార్ తెలిపారు. డిసిఎం వాహనంలో ఇరువురు వ్యక్తులు నల్లగొండ సమీప గ్రామాల నుండి సేకరించిన 90 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని అంధ్రాప్రదేశ్‌లోని పిడుగురాళ్లకు తరలిస్తుండగా పక్కా సమాచారంతో సరిహద్దు చెక్‌పోస్టు వద్ద అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యుత్ డిఈ వెంకటేశ్వర్లు బదిలీ

*మిర్యాలగూడ, రూరల్‌మార్చి 4 (ప్రభాతవార్త)*

మిర్యాలగూడ విద్యుత్ డిఈ వెంకటేశ్వర్లను బదిలీ చేస్తూ సోమవారం ట్రాన్స్‌కో సిఎండి ముషరాఫ్ ఫరూక్ రేజ్వీ ఉత్తర్వులు జారీ చేశారు. వెంటనే వెంకటేశ్వర్లు రిలీవ్ చేసి స్థానికంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని నల్లగొండ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్‌ను ఉత్తర్వుల్లో ఆదేశించారు. కొద్ది రోజుల క్రితమే త్రిపురారంలో చోటు చేసుకున్న ఒక సంఘటనకు బ్యాధత వహిస్తూ వెంకటేశ్వర్లకు సంజాయిషీ నోటీసు ఇస్తూ బదిలీ చేశారంటూ వార్తలు వచ్చిన నేపథ్యంలో వెంకటేశ్వర్లు తనకు ఎలాంటి బదిలీ జరగలేదని, కేవలం షోకాజ్‌నోటీస్‌తో సరిపెట్టారంటూ పేర్కొన్నారు. కాగా వారం తిరగకుండానే తిరిగి బదిలీ చేస్తున్నట్లు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎంపి అభ్యర్థిగా నియమించాలని కెసిఆర్‌కు వినతి

*మిర్యాలగూడ, రూరల్‌మార్చి 4 (ప్రభాతవార్త)*

త్వరలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ నియోజకవర్గ స్థానానికి బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు తనకు అవకాశం ఇవ్వాలని సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి కోరారు. ఈ మేరకు పార్టీ అధినేత కెసిఆర్‌కు లేఖ రాసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు మీ వెంటే



ఉంటూ పార్టీ పటిష్టతకు ఎంతో కృషి చేసిన తనకు ఈ దఫా ఎన్నికల్లో ఎంపి అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరారు.

# దాత సహకారంతో రామోజి ఫిలింసిటిని సందర్శించిన విద్యార్థులు

**నూతనకల్,4మార్చి,(ప్రభాతవార్త):**
దాత సహకారంతో రామోజి ఫిలింసిటిని సందర్శించిన విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారని ప్రధానోపాధ్యాయులు ఉప్పుల నాగయ్య అన్నారు.మండల పరిధిలోని అలుగునూర్ గ్రామానికి చెందిన దాత కాస నరేందర్ సహకారంతో గత రెండు సంవత్సరాలనుండి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు రామోజి ఫిలింసిటీకి సందర్శించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే ఆదివారం 45మంది విద్యార్థులతో రామోజి ఫిల్మ్‌సిటీకి వెళ్లి సందర్శించి వచ్చినట్లు తెలిపారు. దాత కాస నరేందర్‌కు పాఠశాల తరుపున,విద్యార్థులు తల్లిదండ్రుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్ర



మహేందర్,పళ్లా సుదర్శన్,మాజీ చైర్మన్ బంటు యాద`గిరి,వె oకటరత్నం,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## ఇంటింటికీ పోలియో చుక్కలు

**నూతనకల్,4మార్చి,(ప్రభాతవార్త):**



3వ తారీఖు ఆదివారం పోలియో చుక్కలు వేయించనటువంటి పిల్లలకు ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేస్తున్నట్లు మండల వైద్యాధికారి కీసర అశ్రిత తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలోని చిన్నారులకు వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేస్తున్నారని,తద్వారా చిన్నారులు అంగవైకల్యంనుండి కాపాడబడతారని,పోలియో చుక్కలు వేయించని తల్లిదండ్రులు ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ తారమ్మ, మాణిక్యమ్మ, జ్యోతి,వైద్య సిబ్బంది,అంగన్వాడీలు,ఆశా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సాహంలో పాల్గొనాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

**వేములపల్లి ప్రభాతవార్త:**
వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలోని శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న శివరాత్రి ఉత్సావాల్లో పాల్గొనాలని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శివరాత్రి వేడుకలకు అమనగల్లు పరిసర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శివరాత్రి ఉత్సవాలకు దేవాలయాన్ని సర్వంగసుందరనంగా ముస్తాబు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దేవాలయ అభివృద్ధే లక్ష్యంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టెందుకు అవసరమైన కార్యాచరణతో ముందుకు వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ్మడబోయిన అర్జున్, రావు యల్లారెడ్డి, వలంపట్ల అబ్రహం, తాజా మాజీ సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ, ప్రవీణ్, ఉపసర్పంచ్ కోలా సైదులు, ముంఢ్ల కళ్యాణన యాదవ్, సైదిరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో చోరీకి యత్నం

## అర్ధరాత్రి జరిగిన సంఘటన

**గూడూరు, మార్చి 4, ప్రభాతవార్త**
గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి వేళ ఓ ఇంటి తలుపులు తట్టి ఆ కుటుంబాన్ని భయాందోళనలకు గురి చేసిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. ఆ కుటుంబ సభ్యులతో సహా చుట్టు పక్కల వారు అప్రమత్తమై ఇళ్లల్లో నుండి బయటకు వచ్చేసరికే వారు అక్కడి నుండి పారిపోయినట్లు తెలిసింది. పట్టణంలోని గ్రామపంచాయతి కార్యాలయం వెనక వీధిలో గుర్రపు స్వామి అనే వ్యక్తి తన కుటుంబంతోఓ ఇంట్లో అద్దెకుంటున్నాడు. ఈనెల 3న అర్ధరాత్రి దాటిన తర్వాత ముగ్గురు వ్యక్తులు తమ ఇంటికొచ్చి తలుపులు కొట్టి భయాందోళనలకు గురిచేసినట్లు స్వామి తెలిపాడు. తమకు మద్యం కావాలి..తలుపులు తీయమంటూ అడిగారని, తాము మద్యం విక్రయించేవారిమి కాదని చెపితే వెళ్లిపోయి మళ్లీ వచ్చారని, మళ్లీ తలుపులు కొట్టి తమను బయటకు రమ్మంటూ పిలిచారని తెలిపారు. అప్పటికే తామంతానిద్రలేచామని, తమ పిల్లలు కిటికిలో నుండి చూస్తే ఎత్తుగా ఉన్న ముగ్గురు వ్యక్తులు ముఖాలకు గుడ్డలు కట్టుకొని, చీరెలు ధరించి ఉన్నట్లు గుర్తించారని తెలిపారు. వెంటనే తాము పోలీస్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయడంతో పాటు చుట్టు పక్కల వారికి కూడా ఫోన్ చేసి అప్రమత్తం చేసామని, కొద్ద సేపటి తర్వాత ఇరుగుపొరుగు ఇళ్లవారితో పాటు బయటకొచ్చి చూసే సరికి వారు అప్పటికే వెళ్లిపోయారని తెలిపారు. కొంతమంది ద్విచక్రవాహనాలపై వారిని వెంబడించే ప్రయత్నం చేయగా పాకాలవాగు వైపు వెళ్లిన ఆ వ్యక్తులు ఓ కారులో అక్కడి నుండి వెళ్లిపోయినట్లు గుర్తించారని తెలిపారు. ముఖాలకు గుడ్డలు కట్టుకొని వచ్చిన వ్యక్తులు మద్యం పేరుతో ఇంట్లో చొరబడి చోరికి పాల్పడేందుకు యత్నించి ఉంటారని, ఈ సంఘటనతో తామంతా భయాందోళనలకు గురయ్యామని స్వామి తెలిపాడు. కాగా ఈ సంఘటన తమ ధృష్టికి రాలేదని, సోమవారం రాత్రికి నిఘా పెడతామని ఎస్ఐ నగేష్ తెలిపారు. ఇదిలా ఉండగా గతంలో కూడా స్థానికంగా పలు చోరీ సంఘటనలు చోటు చేసుకున్న క్రమంలో పట్టణంలో రాత్రివేళ పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు.

# పీహెచ్‌సీని సందర్శించిన జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యునేజేషన్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ సోమవారం సందర్శించారు. ఆస్పత్రిలోని వసతులను పరిశీలించడంతో పల్స్ పోలియో కార్యక్రమంపై సూచనలు చేశారు. పీహెచ్‌సీ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, వైద్య సిబ్బంది ఉన్నారు.

# ఎన్ఎఫ్‌హెచ్‌సిఎఫ్ ప్రేరణ కార్యక్రమం

**కేసముద్రం, మార్చి 4, ప్రభాతవార్త**
కేసముద్రం జెడ్పీ హైస్కూల్‌లో సోమవారం ఎన్ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఫౌండేషన్ మిషన్ విద్యా విజ్ఞాన్ చారిటీ ప్రోగ్రాంలో భాగంగా దాత వాంకుడోతు రమేష్ సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు లైబ్రరీ పుస్తకాలు పంపిణి చేసారు. ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రమేష్‌తో పాటు ఫౌండేషన్ అంబాసిడర్, అంతర్జాతీయ పర్వతారోహకుడు యశ్వంత్‌లు మాట్లాడుతూ విద్యార్థులు తమకంటూ ఓ గమ్యాన్ని ఎంచుకొని కష్టపడి విద్యను అభ్యసించాలని, తల్లిదండ్రుల మాటలు వింటూ వారి మార్గదర్శనాన్ని పాటించాలని సూచించారు. విద్యార్థులకు విద్యా పరంగా ఏ సహాయం అందించడానికైనా తమ ఫౌండేషన్ సిద్దంగా ఉంటుందని అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడంలో కూడా విద్యార్థులు ప్రధాన భూమికనుపోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాజు, ఫౌండేషన్ ప్రతినిధులు వినోద్, ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.




# సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం

**కేసముద్రం రూరల్, మార్చి 4, ప్రభాతవార్త**
మండలంలోని దనసరి గ్రామంలో కొత్తగా మంజూరైన సిసి రోడ్డు పనులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుగులోతు దస్రునాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. గత పదేండ్లలో బిఆర్ఎస్ నాయకులు ప్రజలను దోచుకున్నారని దానిని గుర్తించిన ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారన్నారు. ఈజిఎస్ నుండి మంజూరైన రూ.10లక్షల విలువగల రోడ్డు పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారు వెంకన్న, బానోత్ వెంకన్న, బండారు దయాకర్, చింతకుంట్ల యాదగిరి, నర్సిరెడ్డి, కొండ సురేష్, రమేష్, రాజ్‌కుమార్, మోతిలాల్, చందు, తండావాసులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ గంగాదేవమ్మ జాతర

**మాడ్గులపల్లి ప్రభాతవార్త:**
మండలంలోని ఉమ్మడి తోపుచర్ల గ్రామపంచాయతీ శివారులోని శ్రీ గంగాదేవమ్మ జాతరను తోపుచర్ల యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గంగాదేవమ్మ జాతరకు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు యాదవులు భారీగా తరలివచ్చి పూజలు నిర్వహించారు. జాతరలో బిఆర్ఎస్ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

–గంగాదేవమ్మకు మొక్కు తీర్చుకున్న గడ్డం బ్రదర్స్

మాడ్గులపల్లి మండలం ఉమ్మడి తోపుచర్ల రెవెన్యూ శివారులో సోమవారం జరిగిన యాదవుల ఆరాధ్యదైవం శ్రీ గంగాదేవమ్మ జాతరలో తోపుచర్ల గ్రామానికి చెందిన మాడ్గులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, ప్రవాసభారతీయుడు గడ్డం పురుషోత్తం రెడ్డిలు పాల్గొని గంగాదేవమ్మకు పూజలు నిర్వహించి మొక్కును తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పుల్లెంల సైదులు, తోపుచర్ల గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మంగయాదగిరి, ఉపసర్పంచ్ గున్ రెడ్డి మణెమ్మ, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు దామిడి గోపాల్ రెడ్డి, గమిని నిరంజన్, కట్టా శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ బరిలో బాబుమోహన్

**ప్రభాతవార్త, వరంగల్ :**
ప్రముఖ సినీ నటుడు, మాజీ మంత్రి బాబుమోహన్ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ తరుఫున వరంగల్ నుంచి పోటీ చేయనున్నారు. టీడీపీ నుంచి రాజకీయ అరంగేట్రం చేసిన ఆయన చంద్రబాబు కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. అనంతరం 2014లో టీడీపీ వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరి ఆందోల్ నుంచి విజయం సాధించారు. 2018లో బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఇటీవల బీజేపీకి కూడా రాజీనామా చేశారు.

# ఉపాధి హామీ కూలీలకు ప్లే స్లిప్పులు ఇవ్వాలి

## -పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి



ఆలేరు ప్రభాతవార్త:

ఉపాధి హామీ కూలీలకు ప్లే స్లిప్పులు ఇవ్వాలని పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని పటేల్ గూడెంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలు పని ప్రదేశాన్ని పరిశీలించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సంవత్సరం ఉపాధి హామీ పనికి నిధుల కోత విధిస్తూ కొత్త కొత్త జీవోలను విడుదల చేస్తూ చట్టాన్ని నీరుగాలుస్తున్నారు. వారం వారం చేసిన పని డబ్బులు చెల్లించాలని, ఉన్న మూడు నాలుగు నెలలు గడుస్తున్న డబ్బులు చెల్లించకపోవడంతో కూలీలు ఇబ్బంది పడుతున్నారని, పని ప్రదేశం దగ్గర తాగడానికి మంచినీళ్ల, నీడ కోసం తింటు మెడికల్‌కి ఇట్లు చంటి పిల్లల్ని ఎత్తుకోవడానికి కూడా పని మనిషిని వంటి సౌకర్యాలు కల్పించలేదన్నారు. సంవత్సరానికి 200 పని దినాలు కల్పించాలని, రోజుకూలి రూ.600 ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షలు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బొమ్మకంటి లక్ష్మీనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ ఒడుగుల శ్రీనివాస్, బీమగానే లత, బొల్లం విజయ, బాలగోని భారతమ్మ, పిక్కమంగా నిలిగొండ పూలమ్మ, కాలు అనిత, గౌతమి, సరితమ, పిక్క మమత, బండ వెంకటేష్, బొమ్మకంటి సత్య, గోసుగంటి భాగ్య, ఎంటిక పద్మ, ఉప్పలమ్మ, కవిత, నిలుగొండ మంజుల, లక్ష్మి, కొత్త లత తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల నుండి దరఖాస్తులు

గుండాల ప్రభాతవార్త:

జిల్లాలోని గిరిజన విద్యార్థులకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్(రామంతపూర్ అండ్ బేగంపేట) 1వ తరగతి ఇంగ్లీష్ మీడియంలలో ప్రవేశం కొరకు అర్హులైన విద్యార్థుల దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు కావలిసిన అర్హతలు 2 విధంగా ఉన్నాయి.. విద్యార్థి 1.06.2017 నుండి 31.05.2018లోపు జన్మించి ఉండాలని, విద్యార్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూరల్(గ్రామీణ) ప్రాంతాల వారికి రూ.1,50,000, అలాగే అర్బన్(పట్టణ) రపాంతాల వారికి రూ.2లక్షలు మించరాదని, కుల ధృవీకరణ పత్రము సంబంధించి తహసిల్దార్ ద్వారా పొందాలని, ఆధార్ రేషన్ కార్డుల జిరాక్స్ కాపీలు జతచేయవలెనని, దరఖాస్తు చేసుకొనుటకు మార్చి 11 వరకు



చివరి 2024, మార్చి 14న లాటరీ జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో డ్రా తీయడం జరుగుతుందని, అర్హులైన విద్యార్థులు దరఖాస్తు ఫారములను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి యాదాద్రి భువనగిరి కార్యాలయం నుండి ఉచితంగా పొందవచ్చునన్నారు.

## చికెన్ సెంటర్ వ్యర్థ రసాయనాలు తరలిస్తున్న వాహనాలు సీజ్



వలిగొండ ప్రభాతవార్త:

చికెన్ సెంటర్‌ల నుండి వ్యర్థరసాయనాలను చాపల చెరువులకు తరలించుచుండగా విశ్వసనీయ సమాచారం మేరకు మండలంలోని రెడ్లరేపాక గ్రామంలో ఎస్ఓటీ పోలీసులు పట్టుకొని స్థానిక పోలీసులకు పట్టుకున్నారు. మండలంలోని ఆరూర్ గ్రామానికి చెందిన చంద్ర ఉమేష్, రామన్నపేట మండలం లక్ష్మీపురం గ్రామాన్ని చెందిన అమ్మటి రవి తరలిస్తున్న వాహనం టీఎస్ 08 యుబీ 0833 వాహనాన్ని అదుపులోకి తీసుకొని, చేపల చెరువు యజమాని గాజుల మల్లేశంలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## ఎఫ్‌సిఐ గోదాంలో భారీ అగ్ని ప్రమాదం

వలిగొండ ప్రభాతవార్త:

భువనగిరి-వలిగొండ మండలాల మధ్య ఉన్న ఎఫ్‌సిఐ గోదాముల్లో ప్రమాదవశాత్తు మంటలు ఎగిసి పడడంతో గోదాముల్లో ఉన్న బియ్యం ఇతర సామాగ్రి మంటల్లో కాలిపోయింది. విషయం తెలుసుకున్న వలిగొండ ఎస్ఐ డి.మహేందర్ లాల్ సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్స్ సిబ్బందికి సమాచారం అందించడంతో ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. కాగా అగ్ని ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ప్రజాపాలన సేవా కేంద్రం ప్రారంభం

మోటకొండూర్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఎంపీడీవో ఇందిరా సబ్ రిజిస్టర్ తహసిల్దార్ శాంతి లాల్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఇందిరా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సోమవారం మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రజల సౌకర్యార్థం ప్రజాపాలన సేవా కేంద్రం నిరంతరం అందుబాటులో ఉంటుందని అన్నారు. గతంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సమయంలో అందుబాటులో లేనివారు. అప్పుడు దరఖాస్తులు ఇవ్వనివారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆఫీసు సమయం వేల లందు ప్రజల నుండి ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించేందుకు సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన కూడా ఉండి అందని వారు ఇక్కడ సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కిషన్, కంప్యూటర్ ఆపరేటర్ గౌతమ్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

వలిగొండ ప్రభాతవార్త:



ఫిబ్రవరి 25న గుర్తు తెలియని వ్యక్తి మండలంలోని సుంకిశాల గ్రామ శివారులోని మెగా గ్యాస్ కంపనీ క్రిమి సంహారక మందు డబ్బలో నీరు ముంచుకొని త్రాగి అస్వత్తతకు గురికాగా స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ డి.మహేందర్ లాల్ సంఘటన స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. వ్యక్తి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ప్రస్తుతం మృత దేహం రామన్నపేట ఏరియా ఆసుపత్రిలో ఉన్నదని, సమాచారం ఎవరికైనా తెలిస్తే 8712662484కు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు.

యాద్రాద్రి భువనగిరి వార్త

## భువనగిరి పార్లమెంట్‌లో కాషాయ జెండా ఎగరవేస్తాం

### -బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్

గుండాల ప్రభాతవార్త:

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గం పరిధిలో కాషాయ జెండా ఎగరవేస్తుందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని వాసవి గార్డెన్స్‌లో మండల బీజేపీ అధ్యక్షులు మరాఠీ బీరప్ప అధ్యక్షతన జరిగిన మండల పార్టీ కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ పార్టీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాడానికి కార్యకర్తలంతా కష్టపడాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు చెడే నాగన్నను కండువా కప్పి తిరిగి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గంగాపురం రమేష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్ద పడిశాల, మాజీ సర్పంచ్ రావుల మల్లేశ్, కొౕరి రుద్రయ్య, మాజీ మండల అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి, బిజెవైఎం నాయకులు విజయ్ రెడ్డి, వివాకార్ రెడ్డి, మాధవ రెడ్డి, మధుకర్ రెడ్డి, సీనియర్ నాయకులు బాలయ్య గౌడ్, సోమయ్య గౌడ్, యాదయ్య, శక్తి కేంద ఇంచార్జి, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వృక్ష భూముల పరిరక్షణ వేదిక దీక్షను విజయవంతం చేయాలి

ఆలేరు ప్రభాతవార్త:



ఈనెల 7వ తారీఖున వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు సామూహిక నిరసన దీక్షను జిల్లా వేదిక కన్వీనర్ ఎంఏ ఎగ్బల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల ఏడీ తారీఖున జిల్లాలోని వక్ఫ్ భూముల సమస్యలను పరిష్కరించాలని జిల్లాలోని అనేక గ్రామాలలో అన్యాక్రాంతమవుతున్న వందలాది ఎకరాల వక్ఫ్ భూములను కాపాడాలని జిల్లాలో ఉన్న ప్రభుత్వ యంత్రాంగం వక్ఫ్‌బోర్డు అధికారుల అవినీతి వల్ల భూమి కబ్జా చేయబడుతుందని, భూములను కాపాడవలసిన అధికారులు అవినీతి మత్తులో తూగుతున్నారని, ఈ అవినీతి అధికారుల వల్ల వందలాది సంవత్సరాలుగా ఉన్న ముస్లిం ప్రజల సమిష్టి ఆస్తి భవిష్యత్తులో కనుమరుగవుతుందని, దీని కాపాడవలసిందిగా కోరుతూ ఈ భూములను కాపాడడం కోసం వెంటనే జిల్లా వ్యాప్తంగా ఉన్న వక్ఫ్ భూములను సర్వే చేసి హద్దురాళ్ళు ఏర్పాటు చేయాలని భూ కబ్జాదారుల చెరువులో ఉన్న భూమిని విడిపించాలని కబ్జాదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఆర్డీవో తనిఖీ

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సోమవారం భువనగిరి ఆర్డీవో అమరేందర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలోని రికార్డులను, రిజిష్టర్‌లను పరిశీలించారు. ధరణిలో గతంలో రెవెన్యూ సమస్యలపై ధరకాస్తు చేసుకున్న ధరఖాస్తులన్నింటిని ఈ నెల 9లోపు పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తహసిల్దార్ రవికుమార్, పాండు, సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవం

మేళ్లచెరువు మార్చి 4 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో సోమవారం దేవాదాయశాఖచే నూతనంగా నియామకం చేయబడిన 14 మంది ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవ కార్య క్రమం అత్యంత ఘనంగా జరిగింది. నూతన ఆలయ ధర్మకర్తలు శాగంరెడ్డి శంభిరెడ్డి, ఒరుగంటి నర్సింహారావు, గుగులోతు పద్మ, మామిడి గణేష్, కమతం శ్రీనివాసరావు, శాగంరెడ్డి గోవిందరెడ్డి, సుంకరబోయిన చందర్‌రావు, చినపంగు చినబాబు, ఉన్నూరు వెంకటేశ్వర్లు, ఉ ప్పతల శంకర్, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, భావన వెంకటేశ్వరరావు, కర్నాటి సత్యనారాయణరెడ్డి, పసుపులేటి శంభయ్య, పందిరి నాగిరెడ్డిలచే ఆలయ కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ధర్మకర్తలందరికీ నియామకపత్రాలు అందజేశారు. తదుపరి శ్రీస్వయంభు శంభులింగమును దర్శి ంచుకొని అభిషేక కార్య క్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, జడ్‌పిటిసి శాగంరెడ్డి



పద్మ గోవిందరెడ్డి, కాకునూరు భాస్కర్ రెడ్డి, వెంకటరెడ్డి, గజ్జల శంకరరెడ్డి, మాశెట్టి అనంతరాములు, కొంకపాక శివధనుంజయశర్మ, ఇరిగెల పోలిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, లంకెల నర్సింహారెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు, మహా శివరాత్రి జాతర కమిటీల సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.




## మహాలక్ష్మి, గృహజ్యోతి దరఖాస్తుల స్వీకరణ

నేరేడుచర్లటౌన్ మార్చి 4 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అభయహస్తం 6 గ్యారంటీలలో భాగంగా సోమవారం ప్రజాపాలన సేవాకేంద్రం ద్వారా మహాలక్ష్మి గృహజ్యోతి దరఖాస్తులను ఎండివో సోమసుందర్‌రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీల పథకాలకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయితీ అధికారి ఇ.విజయకుమారి, పర్యవేక్షకులు ఆర్.విజయనిర్మల, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, పంచాయితీ ఆపరేటర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# శివవిష్ణువర్ధనశర్మకు అర్చక ఆధ్యాత్మిక సార్వభౌమ బిరుదు ప్రదానం

## - ఆలయ ప్రాంగణంలో ఘన సత్కారం

మేళ్లచెరువు మార్చి 4 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రధాన అర్చకులు కొంకపాక శివవిష్ణువర్ధనశర్మకు అర్చక ఆధ్యాత్మిక సార్వభౌమ బిరుదు ప్రదానం, ఉత్తమ అర్చక అవార్డ్‌లను అందుకున్న సందర్భంగా సోమవారం ఆలయంలో శివవిష్ణువర్ధనశర్మను ఘనంగా సత్కరించారు. సికింద్రాబాద్‌లోని హరితహర కళాక్షేత్రంలో రుద్రాక్ష వైభవం, ఆధ్యాత్మిక పీఠం సర్ సివి.రామన్ అకాడమీ ఆధ్వర్యంలో 2024 ఉగాది పురస్కారాలలో భాగంగా పురోహితం, అర్చకత్వం నందు ప్రతిభ, సేవాతత్వం, ఆచార సాంప్రదాయాలను, క్రమశిక్షణ, భక్తిభావం, ఓపిక, సేవాగుణంలు కనబరిచినందుకు పెద్దలు, వేదపండితులచే అర్చక, ఆధ్యాత్మిక సార్వభౌమ బిరుదు, ప్రశంసాపత్రాలను, ధర్మకంకణం, బంగారు మెడల్స్‌ను బహుకరించి సత్కరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, వేద పండితులు, బ్రాహ్మణులు, దేవాదాయశాఖ



అధికారులు, భక్తులు హర్షం వ్యక్తం చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాలలో గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక రాధా కృష్ణమూర్తిశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో ముఖ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# నేరేడుచర్లలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి

నేరేడుచర్లటౌన్ మార్చి 4 ప్రభాతవార్త



నేరేడుచర్లలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని నేరేడుచర్ల మండల టిడిపి అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య సోమవారం కోరారు. అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయడం వలన నేరేడుచర్ల మున్సిపాలిటీ మండలంతో పాలకీడు, గరిడేపల్లి, పెన్‌పహాడ్ మండలాలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఏదైనా అగ్ని ప్రమాదం సంభవించినపుడు అగ్నిమాపక కేంద్రం అందుబాటులో ఉంటే 4 మండలాల పరిధిలో జరగబోయే అగ్ని ప్రమాదాల వల్ల ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరగకుండా కాపాడవచ్చున్నారు. అగ్నిమాపక కేంద్రం మంజూరుకు స్థానిక హుజూర్‌నగర్ శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవ చూపి సంబంధితశాఖ మంత్రి సంబంధితశాఖ అధికారులతో సంప్రదించి మంజూరు చేయించాలని కోరారు.

# కార్మికుల సంక్షేమానికై నిరంతరం పోరాటం

## - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 4 ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా ఎగుమతి దిగుమతి చేస్తున్న ఆల్ హమాలీ కార్మికుల సంక్షేమం కోసం పోరాటాలకు సిద్ధమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. సోమవారం సిఐటియు కార్యాలయంలో జరిగిన హమాలీల, గ్రామపంచాయితీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హమాలీల సంక్షేమంకోసం సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎగుమతి దిగుమతి చేస్తున్న అన్ని రంగాల హమాలీ కార్మికుల వలన ప్రభుత్వానికి, వ్యాపార సంస్థలకు కోట్లలో లాభాలు పెంచుకుంటూ హమాలీలకు కనీస కూలీ ఇవ్వడం లేదని విమర్శించారు. హమాలీలకార్మికచట్టాలను పట్టించుకోకుండా మోడీ ప్రభుత్వం కార్పోరేట్ కంపెనీలకు లాభాలు తెచ్చే లేబర్‌కోడ్‌లను కొట్లాడిమంది కార్మికుల కదుపు





కొట్టి కార్మిక సంక్షేమ 29 చట్టాలను కుదించారని ఆయన వాపోయారు. ఈ సమావేశం లో సిఐటియు మండల కన్వీనర్ బండి గోపి, నాగరాజు, పంగ నరసరావు, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, వెంకన్న, సిద్ధం సైదులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద బడుగు వర్గాల ఆశాజ్యోతి ఎన్‌టిఆర్

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 4 ప్రభాతవార్త

ఎన్‌టిఆర్ పేద బడుగు వర్గాల ఆశాజ్యోతి అని తెలుగుదేశం పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్. నల్లగొండ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లుగౌడ్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని కోదాడ రోడ్డులో ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో ఎస్సీ, ఎసీటీ, బిసి, మైనార్టీవర్గాల అభ్యున్నతికి పాటు పడిన పేద ప్రజల అభిమాన నాయకుడు ఎన్‌టిఆర్ అన్నారు. నాడు రాష్ట్రంలో మండల వ్యవస్థఏర్పాటు చేసి పాలనను సామాన్య ప్రజలకు చేరువలో తెచ్చిన మహోన్నత వ్యక్తి అన్నారు. రూ.2 కిలో బియ్యం, జనతా వస్త్రాలతోపాటు ఎన్నో సంక్షేమ పథకాలుప్రవేశపెట్టి పేదల దేవుడిగా కీర్తించబడ్డాడన్నారు. ఆటు సినీరంగంలో, రాజకీయ రంగంలో ఎన్‌టిఆర్ వంటి నాయకుడులేరన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్‌టిఆర్‌కు భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎన్‌టిఆర్ ఆశయసాధన కొరకు ప్రతి టిడిపి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్‌పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్ముగాని వెంకటేశ్వర్లుగౌడ్, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి, హుజూర్‌నగర్ పట్టణ గౌరవ అధ్యక్షులు తమ్మిశెట్టి రాములు, టిడిపి నాయకులు కీసరి నాగయ్య ముదిరాజ్, ఇంజమూరి వెంకటయ్య, కస్తాల కనకరత్నం, మేకల రామారావుయాదవ్, భూక్య బాలాజీనాయక్, చల్లా వంశీ, గుండు వెంకటేశ్వర్లుగౌడ్, తురక గోపి, శేషం రామకృష్ణగౌడ్, నాగేశ్వరరావు, అయిల వెంకన్నగౌడ్, తేజావత్, ధరావత్ అంజయ్య నాయక్, తరుణ్‌గౌడ్, పసుపులేటి సైదులు, కీసరి సైదులు, పార్టీ అభిమానులు, సానుభూతిపరులు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.



# రూ.10 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభం

నేరేడుచర్లటౌన్ మార్చి 4 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో రాజీవ్‌గాంధీ ఉపాధి హామీపథకంలో మంజూరైన రూ.10 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డితో కలిసి జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సహకార సంఘం చైర్మన్లు చలసాని శ్రీనివాసరావు, కొడాలి భాస్కర్‌రావు, కొణిజేటి జ్యోతిబాబు, వల్లపురెడ్డి, కట్టా రామయ్య, రంగారెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ సభ్యులకు నియామక పత్రాలు అందజేసిన ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి

*కొండమల్లేపల్లి, మార్చి 4 (ప్రభాతవార్త):*

యువత సమాజానికి మార్గదర్శకంగా మెలగాలని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం మన కార్యాలయం మనందరి కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మండల యువజన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం అధికారుల పాలన ఉండటంతో గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని సూచించారు. యువత మత్తు పదార్థాలు మద్యపానాలకు దూరంగా ఉండాలని సూచించారు. యువత సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తూ తన కాళ్లపై తను నిలబడి వ్యాపార ఉద్యోగాలలో స్థిరపడి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. తమ తమ కుటుంబాలను చూసుకుంటూ సమాజసేవ కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని సూచించారు. మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా పిల్లి కృష్ణయాదవ్, యేకుల అనిత, కార్యదర్శులుగా బొడ్డుపల్లి రామకృష్ణ, రమావత్ రమేష్‌బాబు, నేనావత్ శ్రీను, నిరంజన్‌గౌడ్, అందుకుల శరత్‌రాజ్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, ఏరుకొండ రాము, యేకుల సురేష్, మంగ్యానాయక్, వెంకటయ్య, మహేందర్, సేవా, ఖదీర్, అంజి, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

*పెద్దవూర, మార్చి 4 (ప్రభాతవార్త):*

ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని తహసీల్దార్ బాలునాయక్ అన్నారు. సోమవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దవూరను సందర్శించి పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం కాలం స్టడీ అవర్స్‌ను పరిశీలించి విద్యార్థులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతిలో మంచి మార్కులు సాధించాలని అన్నారు. ప్రాథమిక పాఠశాల కొత్తలూరు, తమ్మడపల్లి, సిరసనగండ్ల,పోలేపల్లి, పోతునూరు,



ఎనేమీదిగూడెం, పోలేపల్లి, పర్వేదుల పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాసనాలతో ఆరోగ్యం పదిలం సుబ్బారావు గురూజీ

*శాలిగౌరారం (ప్రభాతవార్త):*



యోగాసనాలు చేస్తే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని యోగా శిక్షకులు తిరుమలశెట్టి సుబ్బారావు గురూజీ అన్నారు. శాలిగౌరారంలోని సిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం ప్రజలకు ధ్యానయోగ శిక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు గురూజీ మాట్లాడుతూ.. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మానవుడు మానసికంగా, శారీరకంగా, అనేక సమస్యలతో సతమత అవుతున్న తరుణంలో ప్రతి మనిషికి నిత్యం యోగా ఎంతో అవసరమన్నారు. పన్నెండు రోజుల పాటు సాగే ఈ శిక్షణలో ప్రాణాయం, సూర్యనమస్కారాలు, ధ్యానం, ఆహార నియమాలు, సంప్రదాయ విలువలపై అవగాహన కలిపిస్తామన్నారు.

## నేటి నుంచి శాలిగౌరారం మీదుగా భైరవునిబండకు బస్ సౌకర్యం

*శాలిగౌరారం (ప్రభాతవార్త):*

నకిరేకల్ నుంచి ఉదయం 9, మధ్యాహ్నం 2 గంటలకు శాలిగౌరారం గ్రామం మీదుగా భైరవునిబండ వరకు రెండు ట్రిప్పుల బస్ సౌకర్యం కలిపిస్తున్నట్లు నల్గొండ డిపో మేనేజర్ జి.రాంమోహన్‌రెడ్డి తెలిపారు. ఈ బస్సును మంగళవారం నుంచి నడిపిస్తున్నందున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పీహెచ్‌సీని సందర్శించిన జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి

*అడ్డగూడూరు (ప్రభాతవార్త):*



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యునేజేషన్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ సోమవారం సందర్శించారు. ఆస్పత్రిలోని వసతులను పరిశీలించడంతో పల్స్ పోలియో కార్యక్రమంపై సూచనలు చేశారు. పీహెచ్‌సీ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, వైద్య సిబ్బంది ఉన్నారు.

## నిరాధార ఆరోపణ చేసిన వ్యక్తిపై కేసు నమోదు

*అడ్డగూడూరు (ప్రభాతవార్త):*



అడ్డగూడూరు ఎస్ఐ నాగరాజు దురుద్దేశపూరితంగా నిరాధార ఆరోపణలు సృష్టించి సోషల్ మీడియా గ్రూప్‌లలో పోస్ట్ చేసిన వట్టణ కేంద్రానికి చెందిన విలేఖరి గూడేపు పరమేష్ మీద కోర్టు మార్గదర్శకాల ప్రకారం కేసు నమోదు చేసినట్లు సోమవారం ఎస్ఐ తెలిపారు. సోషల్ మీడియా గ్రూప్‌లలో ఎవరైనా ఇతరులను బెదిరించే విధంగా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## పంటలు ఎండిన రైతులను ఆదుకోవాలి

*మాడ్గులపల్లి (ప్రభాతవార్త):*



మండల పరిధిలో రైతాంగం సాగుచేసిన వరి పంట పొలాలు పంట చేతికి వచ్చే సమయంలో బోర్లు అడుగంటిపోయి నిలువున ఎండిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే రైతు కరువు బంధు ప్రకటించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి రోండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాలలో భూగర్భజలాలు అడుగుగంటి ఎండిపోయిన రైతుల పంటపొలాలను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు దేవిరెడ్డి అశోక్ రెడ్డి, జుకూరి నాగయ్య, పార్వతమ్మ, యాదయ్య, మల్లయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గులపల్లిలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

*మాడ్గులపల్లి (ప్రభాతవార్త):*

మండల కేంద్రంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.20లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం జడ్పిటిసి పుల్లెంల సైదులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అరూరి నరేష్, కట్టా సిద్ధార్థరెడ్డి, పుల్లేంల నరసింహ, పింగల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## తుంగతుర్తి వార్త

## మద్యం అమ్ముతున్న మహిళలు

*హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 4 (ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పాలకీడు మండలంలో దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రాంతంలో అనుమతులు లేకుండా మద్యం అమ్ముతున్న ఇరువురు మహిళలను అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సిఐ నాగారు్జనరెడ్డి సోమవారం తెలిపారు. రావిపాడు గ్రామానికిచెందిన గడ్డ కోటమ్మ, గువ్వల సైదమ్మ అను ఇరువురు మహిళలు ఫ్యాక్టరీ సమీపంలో 12 బీర్లు, 40 మద్యం సీసాలతో పట్టుబడినట్లు తెలిపారు. ఇరువురు మహిళలపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## ఎస్సారెస్పీ కాలువల నీటిని 15 రోజుల వరకు కొనసాగించాలి

*తుంగతుర్తి, మార్చి 4 (ప్రభాతవార్త):*

ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీటిని వారానికి కాకుండా 15రోజుల వరకు కొనసాగించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు ప్రభుత్వాన్ని కోరారు. తుంగతుర్తి మండల వెంపటి గ్రామంలో రైతు సంఘం సభ్యత్వం కార్యక్రమంలో పాల్గొంటూ ఆయన మాట్లాడారు. ఎస్సారెస్పీ కాలువల ద్వారా వచ్చే నీటిని వారానికి ఒకసారి విడుదల చేయడం ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరు అందక పంట పొలాలు పూర్తిగా ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మకూరు, సూర్యాపేట మండలాలకు నీరు వారం రోజులకొకసారి ఇవ్వడం ద్వారా చివరి వరకు పోలేకపోతున్నాయని స్థానిక ఎమ్మెల్యే సామేల్ జోక్యం చేసుకుని 15రోజుల వరకు కొనసాగించాలని అన్నారు. ఇప్పటికే అనేక మంది రైతులు కాలువ ద్వారా వచ్చే నీటిని ఆధారం చేసుకుని కొన్ని వందల ఎకరాల భూములను సాగు చేసి వరి పొలాలు వేశారని నీరు అందక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. భూగర్భ జలాలు ఇంకిపోవడం చేత వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీరుకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయం పరిస్థితులు ఆలోచించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు కందాల శంకర్‌రెడ్డి, సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, రైతు సంఘం సహాయ కార్యదర్శి పల్లా సుదర్శన్, ఉప్పలయ్య, విష్ణుమూర్తి, ముత్తయ్య, నాగయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

*పెద్దవూర, మార్చి 4 (ప్రభాతవార్త):*



మండలంలోని పోతునూరు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులై తమ పాత్రలను పోషించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి బాలునాయక్ పాల్గొని మాట్లాడుతూ మీరు విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. మంచిగా చదువుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సక్రునాయక్, ఉపాధ్యాయులు ధర్మారెడ్డి, గోవర్ధన్, అనిల్, శేఖర్, అనూష, వాణి, లావణ్య, సీఆర్‌పీ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే చిన్న,సన్నకారు రైతులకు కట్టంగూర్ ఎఫ్‌పిఓ ఆదర్శం..



యుఎస్ఎ మిచిగన్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఎక్స్‌టెన్షన్ బృందం..







కట్టంగూర్, మార్చి 4, ప్రభాతవార్త

కట్టంగూర్ మండలం అయిటిపాముల గ్రామ పంచాయతీ, గంగాదేవిగూడెం గ్రామ పరిధిలోని కట్టంగూర్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ (కెఎఫ్‌పిసిఎల్)ని వ్యవసాయం బహు విధాలుగా అభివృద్ధి జరుగుతున్న తీరు పైన అంతర్జాతీయ కాన్ఫరెన్స్ హైదరాబాద్‌లోని మేనేజ్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్) అమెరికాలోని మిచిగన్ స్టేట్ యూనివర్సిటీ (వ్యవసాయ విస్తరణం) 9 మందితో కూడిన బృందం 3 రోజుల పాటు భారతదేశానికి వచ్చారు. అందులో భాగంగా ఈరోజు కట్టంగూర్ ఎఫ్‌పిఓను సందర్శించారు. ఎఫ్‌పిఓ నిర్వహిస్తున్న ఇన్‌పుట్ షాప్ (ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు, రైతులకు ఎంత ప్రయోజనం, ఎంత తక్కువ ధరకి దొరుకుతున్నాయి అనే విషయాలు అడిగి తెలుసుకున్నారు.కస్టమ్ హైరింగ్ మిషన్ (అద్దె యంత్రాలు ) వాడే విధానం రైతులకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉండడం చాలా అద్భుతం అని అన్నారు.నిమ్మకాయ గ్రేడింగ్ విధానం, నిమ్మకాయ కోల్డ్ స్టోరేజ్ యూనిట్ లో పెట్టడం మరియు కట్టంగూరు ఎఫ్‌పిఓ త్రిషి ఆగ్రోటెక్ సంస్థతో ఒప్పందం అయ్యి కేవలం 4% మార్కెట్ టాక్స్‌తో కూరగాయలు, నిమ్మకాయలు, పండ్ల కొనుగోలు కేంద్రం గురించి తెలుసుకొని రైతులకు డబ్బులు ఇచ్చే విధానం గురించి తెలుసుకొని, ఇలా వచ్చిన సరుకులు మార్కెటింగ్ విధానం, మరియు కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ ఉండే అంశాలను తెలుసుకున్నారు,నిమ్మకాయలు ఎక్కువగా ఉండి మార్కెట్‌లో ధర లేనప్పుడు చేసుకునే నిమ్మకాయ ఒరుగుల విధానం మరియు వాటిని మార్కెటింగ్ వారితో అయ్యే ఒప్పందం వాటి ఉత్పత్తుల గురించి తెలుసుకున్నారు.కూరగాయల రైతులకోసం నారు మొక్కలు అందుబాటులో ఉంచడానికి నర్సరీ ని సందర్శించి తెలుసుకున్నారు,కోరోమండల్, ఇఫ్కో కంపెనీ వారి డ్రోన్ టెక్నాలజీ ట్రైనింగ్ పొందిన 6మంది మహిళలు, 2పురుషులు అని అడిగి డ్రోన్ నడిపే విధానం గురించి తెలుసుకున్నారు, అనంతరం నల్గొండ జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి సంగీత లక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో పండే బత్తాయి, నిమ్మకాయ, పండ్లు కూరగాయల పంటల గురించి వివరించారు,నాబార్డు డిడిఎం వినయ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఎఫ్‌పిఓల ఏర్పాటు, దానికి నాబార్డ్ సహకారం మరియు భవిష్యత్తు అంశాలపై వివరించి, కట్టంగూర్‌కి ఈ మధ్యనే నిమ్మకాయ, కూరగాయలు పచ్చడి పెట్టడం కోసం 90 మహిళలకు ట్రైనింగ్ సాంక్షన్ చేశామని,అతిత్వరలో ఇక్కడ ఇప్పుడు ఉన్న అన్నీ అంశాలతో పాటు పచ్చడి పెట్టే ప్రోగ్రాం కూడా ఉంటుంది దాని ద్వారా సమభావన సంఘాల మహిళలకు ఉపాధి కూడా దొరుకుతుంది అని వారికి వివరించారు.జిల్లాలో వ్యవసాయం పంటలు వరి, పత్తి, పప్పు దినుసుల సాగు గురించి వివరించి, ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రం గురించి వివరించారు.ఎఫ్‌పిఓ అడ్వైసర్ మాజీ శాసనసభ్యులు నంద్యాల నర్సింహారెడ్డి గారు మాట్లాడుతూ ఎఫ్‌పిఓ అభివృద్ధి జరిగిన విధానం, రైతులు ఏ విధంగా ఉపయోగం, భవిష్యత్ లో మార్కెటింగ్ సంబంధించిన అంశాలపైన వివరించారు. మిచిగన్ స్టేట్ యూనివర్సిటీ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ విభాగం డైరెక్టర్ క్వింటన్ ఖీ టైలర్ మాట్లాడుతూ మేము ఇండియా కి వచ్చిన అంతర్జాతీయ సదస్సు మీ కట్టంగూర్ ఎఫ్‌పిఓ ద్వారా వ్యవసాయం బహువిధాలుగా ఎలా అభివృద్ధి జరుగుతుందో ఇక్కడ కళ్ళకు కట్టినట్లుగా మాకు అర్థం అయింది, మా బృందం ఎన్నో కొత్త విషయాలు ఒకే దగ్గర నేర్చుకున్నారు దానికి మీ అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేకంగా చైర్మన్ సైదమ్మ, నర్సింహారెడ్డి, మెంటార్ హార్టికల్చర్ ఆఫీసర్ విద్యాసాగర్ చాలా బాగా అన్నీ విషయాలు చెప్పారు, ఇలాంటి ఎఫ్‌పిఓలు ప్రపంచానికే ఆదర్శం, మీరు ఇంకా బాగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రోగ్రాంని ఆర్గనైజ్ చేసిన సంస్థ డిప్యూటీ డైరెక్టర్ అత్తులూరి శ్రీనివాసచార్యులు, డా ॥ వాహేదా మునవర్, కొండమల్లేపల్లి ఉద్యాన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త రాజా గౌడ్, నల్గొండ జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి మరియు తెలంగాణ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ శ్రీమతి సంగీత లక్ష్మి, నల్గొండ జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, నల్గొండ జిల్లా ఐటం టెక్నికల్ హుస్సేన్ బాబు, నల్గొండ జిల్లా నాబార్డ్ ఆఈఓ వినయ్ కుమార్,కట్టంగూర్ వ్యవసాయ అధికారి శ్రీనివాస్, కోరోమండల్ కంపెనీ డిప్యూటీ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, ప్రసాద్,తిరుమల్ రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ శంభులింగేశ్వర స్వామి ఆలయ ఉత్సవ కమిటి చైర్మన్‌గా అరూరి నర్సింహ

చిట్యాల రూరల్, మార్చి 4, ప్రభాతవార్త:



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని శ్రీ శంభులింగేశ్వర స్వామి ఆలయ ఉత్సవ కమిటిని నియమిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయ చైర్మన్‌గా అరూరి నర్సింహ, డైరక్టర్లుగా జంజిరాల మల్లయ్య, కొరగోని చంద్రకళ, సుర్కంటి పద్మారెడ్డి, దొండ యాదయ్యలు నియామకమయ్యారు. ఆలయ చైర్మన్‌గా నియామకమైన నర్సింహ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## కారు ఢీ కొని వ్యక్తి మృతి

తుర్కపల్లి ప్రభాతవార్త:



కారు ఢీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నాగపూరి సత్తయ్య(55) సోమవారం ఉదయం గ్రామం నుండి రోడ్డుపైన గల కొత్త ఇండ్లకు టీవీఎస్ వాహనంపై వెళ్తుండగా జగదేవపూర్ నుండి భువనగిరికి వెళ్తున్న కారు టీవీఎస్ వాహనం ఢీకొట్టడంతో నాగపురి సత్తయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తక్యుద్దీన్ తెలిపారు.

## మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో చివరి భూములకు చేరుతున్న సాగునీరు

– జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త



శ్రీరాంసాగర్ ఆయకట్టు చివరి భూముల రైతులు కాలువల ద్వార సాగునీటికి ఇబ్బందులు పడకుండా మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవ చూపి ఎస్సారెస్పీ కాలువల ద్వార ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకున్నాడని జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన గుండారం రిజర్వాయర్ నుండి కాలువలకు నీటిని విడుదల చేసిన క్రమాన్ని జిల్లా కలెక్టర్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుండి ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించటానికి మంత్రి శ్రీధర్‌బాబు అనేక విధాలుగా కృషిచేశాడని శ్రీరాంసాగర్ ప్రాజెక్టును నుండి నీటిని విడుదల చేయించటంతో పాటు అవి చివరి భూములకు చేరేవిధంగా అధికారులతో అదేవిధంగా జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల కలెక్టర్లతో ఎప్పటి కప్పుడు మాట్లాడుతూ సాగునీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడుతూ కాలువల ద్వార నీటిని చివరి భూముల వరకు అందించటానికి కృషి చేశాడన్నారు. కాలువల ద్వార వస్తున్న నీటిని మంథని మండలం ఆయకట్టు చివరి భూముల రైతులు అధికారులు సమన్వయంతో ఉపయోగించుకునే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా సంబంధిత అధికారులు పైనుండి కాలువల ద్వార నీరు సక్రమంగా వచ్చే విధంగా చూడాలని ఆయన కోరారు. మంథని డివిజన్‌లోని ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించిన మంత్రి శ్రీధర్‌బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పెద్దపల్లి కాంగ్రెస్ పార్లమెంటు ఎంపి టికెట్ మాదిగలకే కేటాయించాలి

మంథని - ప్రభాతవార్త

పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది సమీకరణాలు మారుతున్నాయి. దీనిలో భాగంగా అధికార కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ఆశావహుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. పెద్దపల్లి ఎస్సీ రిజర్వుడ్ స్థానాన్ని ఈ సారి కాంగ్రెస్ పార్టీ మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని మాదిగ జేఏసి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరుతుంది. పెద్దపల్లి నుండి ఇంతవరకు మాదిగ సామాజిక వర్గానికి టికెట్ కేటాయించలేదని ఈ సారి మాదిగలకు టికెట్ కేటాయించాలని పార్లమెంటు పరిధిలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని వారు లెక్కలతో సహ అధిష్టానం దృష్టికి తీసు కెలుతున్నారు. రాష్ట్రంలోని మూడు ఎస్సీ రిజర్వు స్థానాల్లో నాగర్‌కర్నూల్, వరంగల్, పెద్దపల్లి పార్లమెంటు స్థానాలు ఉన్నాయి. కాగా పెద్దపల్లి నుండి కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు మాదిగ సామాజిక వర్గానికి టికెట్ కేటాయించలేదు. మాల సామాజిక వర్గానికి మాత్రమే టికెట్ కేటాయిస్తుంది. బిఆర్ఎస్ పార్టీ మాల సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు పెద్దపల్లి ఎంపి టికెట్ కేటాయించటంతో అధికార కాంగ్రెస్ పార్టీ మాదిగ సమాజిక వర్గానికి టికెట్ కేటాయించాలని వారు కోరుతున్నారు. మాదిగ సామాజిక వర్గానికి టికెట్ కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీ గెలుపు నల్లేరుపైన నడకలా ఉంటుందని అత్యధిక మెజార్టీతో తాము తమ మ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని గెలిపించుకుంటామని వారు కాంగ్రెస్ పార్టీ అధిష్టానవర్గానికి విజ్ఞప్తులు చేస్తున్నారు. కాగా కాంగ్రెస్‌పార్టీ కూడ మాదిగ సామాజిక వరా ్గనికి టికెట్ కేటాయించే విషయాన్ని సీరియస్‌గా ఆలోచిస్తున్నట్లు తెలిసింది. మాదిగ సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయిస్తే రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు అను చరుడు, అధిష్టానం అశీస్సులు ఉన ్న పారిశ్రామిక వేత్త స్థానికుడు ఆసంపల్లి శ్రీనివాస్ పేరును పరిశీలించనున్నట్లు తెలిసింది. అదేవిధంగా మాజీ ఎంపి డాక్టర్ చెలిమెల సుగుణకుమారి కూడ ఎంపి టికెట్‌కు ధరఖాస్తు పెట్టుకున్నను ఆమె గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు అందుబాటులో లేదని ఎంపి పదవి అయిపోయిన తరువాత ఇతర దేశాల్లో ఉంటూ తన వ్యాపారాలు చూసుకుందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అధిష్టాన వర్గం ఆసంపల్లి శ్రీనివాస్ వైపు మొగ్గు చూపే అవకాశాలు ఉన్నాయి.

# అలంకరణ ప్రాయంగా మారిన ప్రజాపాలన సేవా కేంద్రాలు

**ఆందోళనలో ధరఖాస్తుదారులు**

**ఆన్‌లైన్ నమోదుకు నోచుకుని ధరఖాస్తులు**

**గుండాల, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజాపాలన సేవా కేంద్రాలు అలంకరణ ప్రాయంగా తయారయ్యాయి. సాంకేతిక లోపంతో నమోదుకు నోచుకోకుండా ధరఖాస్తులు పేరుకుపోతుండడంతో లబ్దిదారులు తీవ్రగందరగోళానికి గురవుతున్నారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ స్కీంల భాగంగా జనవరి నెల 28 నుండి ఫిబ్రవరి 6 వరకు ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ గ్యారెంటీ స్కీంలలో ధరఖాస్తు చేసుకుని ప్రభుత్వం ఇటీవల అమలు చేసిన గృహలక్ష్మి, మహాలక్ష్మి పథకంలో తప్పిపోయిన లబ్ధిదారులకు మరో అవకాశం ఇవ్వాలనే మహోన్నత లక్ష్యంతో మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజాపాలన సేవా కేంద్రాలను ప్రారంభించింది. అటు పాస్‌వర్డ్, యూజర్ ఐడీ లేకపోవడంతో లబ్ధిదారుల నుంచి స్వీకరించిన ధరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేయకుండా ఫైల్‌లకే పరిమితం అయ్యాయి. కనీసం సిస్టం ఆపరేటర్‌లకు శిక్షణ కల్పించిన దాఖలాలు లేకపోవడంతో ప్రజా పాలన సేవా కేంద్రాల్లో విధులు నిర్వహించడానికి ఆపరేటర్‌లు సైతం తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ఇదిలా ఉండగా లక్షల సంఖ్యలో వచ్చిన ధరఖాస్తులను ప్రజాపాలనలో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ సమస్యలను పరిష్కరించేందుకు అడుగులు వేసిన అధికారులు మరోమారు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలలో సాంకేతిక సేవలు అందించడానికి నిర్లక్ష్యం చూపుతున్న తీరు పట్ల పలువురు లబ్ధిదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా లబ్ధిదారులు ధరఖాస్తులు



ఇవ్వగానే ప్రజాపాలన సేవా కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బంది విధిగా రశీదులు ఇవ్వాల్సి ఉంది. కానీ ప్రస్తుతం జిల్లాలో ఏ ఒక్క లబ్దిదారుడికి రశీదు ఇచ్చిన సంఘటనలు లేకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 17 మండలాల పరిధిలో గల మండల పరిషత్ కార్యాలయాల పాటు మున్సిపల్ కేంద్రాల్లో ఈ సేవా కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లాలో 3,11,415 మంది లబ్దిదారులు గ్యాస్ కనెక్షన్‌ను ఉపయోగిస్తుండగా ప్రజాపాలనలో మహాలక్ష్మి పథకంలో భాగంగా 2,30,412 మంది సబ్సిడీ గ్యాస్‌కు ధరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 1,60,99 మంది లబ్ధిదారులకు మాత్రమే సబ్సిడీ గ్యాస్‌లో అర్హత సాధించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాల్లో ఏ మేరకు నెలకొన్న సాంకేతిక సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రభుత్వం నిర్ధేశించిన మార్గదర్శకాలను ఏ మేరకు అధిగమిస్తారో వేచి చూడాల్సిందే.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే**



గుండాల ప్రభాతవార్త : ప్రజలు అందించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిచ్చి పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేటు సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి 45 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిలో రెవెన్యూ శాఖ 34, పోలీసు శాఖ 3, జిల్లా పంచాయతీ అధికారి 2, పౌర సరఫరాలు, మైనార్టీ శాఖ, వెనుకబడిన తరగతుల శాఖ, యాదాద్రి దేవస్థానం, భువనగిరి మున్సిపాలిటీ, నీటి పారుదల శాఖ ఒక్కొక్కటి చొప్పున స్వీకరించారు. కలెక్టర్ జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని, అందించే ఫిర్యాదులు, దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, ఎలాంటి పెండింగ్ లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హైదరాబాద్ ప్రజాభవన్ నుండి వచ్చే ఫిర్యాదులను కూడా ఎలాంటి జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలని, తీసుకున్న చర్యలపై కలెక్టరేటు పరిపాలన అధికారికి నివేదిక అందించాలని, ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు జయశ్రీ, జగన్నాధరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ.కృష్ణన్, కలెక్టరేటు పరిపాలన అధికారి జగన్మోహన్‌ప్రసాద్, సూపరింటెండెంట్ రామ్మూర్తి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భూ సమస్యలపై సత్వరమే స్పందించాలి

**ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలనపై వేగం పెంచండి**

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు**




**ప్రభాతవార్త, సూర్యాపేట:** జిల్లాలో భూమస్యలపై సంబంధిత అధికారులు సత్వరమే స్పందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లతతో కలిసి పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజాపాలన సేవ కేంద్రాలలో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని, ఆ దిశగా ప్రత్యేక అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రజావాణిలో వివిధ భూ సమ్యలపై 92 దరఖాస్తులు అందాయని, అలాగే ఇతర శాఖల నుండి 39 మొత్తం 131 దరఖాస్తులు అందాయని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈఓ అప్పారావు, డిఆర్డిఓ మధుసూదన్ రాజు, డిఎఫ్ఓ సతీష్‌కుమార్, డిపిఓ సురేష్‌కుమార్, డిఏఓ శ్రీధర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన టిఎన్జీవోస్ నేతలు



**నల్గొండఅర్బన్, మార్చి 4, ప్రభాతవార్త:** టిఎన్జీవోస్ జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా నాగిళ్ల మురళి, జె.శేఖర్‌రెడ్డి నూతనంగా ఏర్పడిన సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిని మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ నెల 5,6,7 తేదిల్లో టిఎన్జీవో జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలకు హాజరు కావాలని వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కారదర్శులు మాట్లాడుతూ వివిధ డిపార్ట్‌మెంట్లలో ఉన్న సమస్యలను కలెక్టర్‌కు విన్నవించి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కలెక్టర్‌కు తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ సమస్యలను సానుకూలంగా పరిష్కారానికి కృషి చేస్తానని వారు తెలియజేశారు. ఘనంగా నిర్వహించే అంతర్జాతీయ మహిళ దినోత్సవానికి పెద్ద ఎత్తున మహిళా ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ యూనియన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు చేపూరి నరసింహచారి, వెల్లంకి మాధవి, జిల్లా సహాధ్యక్షులు డి.ఐ.రాజు, జిల్లా కోశాధికారి మేడి జయరావు, జిల్లా ఉపాధ్యక్షులు తిరునగిరి రమాదేవి, వి.భాస్కర్, జిల్లా మహిళా కార్యదర్శి డి.లక్ష్మి జిల్లా సహాయ కార్యదర్శి ఎమ్.రమ్య, సుధ, పట్టణ అధ్యక్షుడు ఆకునూరి లక్ష్మయ్య, పి.వెంకట్‌రెడ్డి, కొండమల్లెపల్లి అధ్యక్షుడు కత్తుల మనోజ్ ప్రదీప్, పట్టణ కోశాధికారి బీమనపల్లి దుర్గయ్య, జిల్లా కార్యవర్గసభ్యులు అనురాధ, వరలక్ష్మి, విద్యాశాఖ ఎంప్లాయిస్ నాయకులు భిక్షం, సిహెచ్ రాజశేఖర్, తదితరులు జిల్లా కలెక్టర్‌ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# అటకెక్కిన అల్పాహార పథకం



**-మూడునాళ్ళ ముచ్చటగా ప్రభుత్వ పాఠశాలల్లో సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం**

**కోదాడ ,ప్రభాతవార్త:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం సర్కారీ పాఠశాలల్లో దసరా పండుగ నుండి సీఎం బ్రేక్ఫాస్ట్ పథకాన్ని ఆర్భాటంగా అమలు చేసింది. ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద పిల్లలు ఉదయం పూట అల్పాహారం తినకుండా పాఠశాలకు వస్తున్నారని, వారి ఆకలి తీర్చేందుకు సీఎం బ్రేక్ఫాస్ట్ పథకం తొలుత ప్రయోగాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా మండలానికి ఓ పాఠశాలలో అమలు చేసింది. అనంతరం అల్పాహారం సిద్ధం చేయడానికి సానుకూలతో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల అంగీకారం మేరకు కొన్ని పాఠశాలల్లో ఈ పథకం అమలు చేస్తూ వచ్చింది. ఈ నేపథ్యంలో కోదాడ డివిజన్‌లో ఐదు మండలాల్లో సుమారు 50 నుండి 60 పాఠశాలలు అల్పాహార పథకాన్ని అక్టోబర్, నవంబర్ మాసాల నుండి అమలు చేస్తూ వచ్చారు. కాగా ఫిబ్రవరి మొదటి వారంలో అధికారులు సీఎం బ్రేక్ఫాస్ట్ పథకాన్ని అర్ధాంతరంగా నిలిపివేశారు. అమలు చేసిన పాఠశాలల్లో సీఎం బ్రేక్ఫాస్ట్ పథకం సత్ఫలితాలు ఇచ్చిందని, విద్యార్థులు పాఠశాలకు ఆలస్యంగా రాకుండా సకాలంలో వచ్చే వారిని హాజరు శాతం కూడా పెరిగిందని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో హఠాత్తుగా అధికారులు అల్పాహార పథకాన్ని నిలిపివేశారు. దీంతో పేద పిల్లలు ఉదయం పూట ఏమీ తినకుండా పాఠశాలలకు వస్తున్నారని ఉపాధ్యాయ వర్గాలు చెబుతున్నాయి. ఈ పథకం మార్పులు చేర్పులతో తిరిగి కొనసాగిస్తారా లేక పథకానికి మంగళం పాడినట్లేనా అన్న విషయం సందిగ్ధంలో ఉంది. సత్ఫలితాలు ఇచ్చిన పథకాన్ని మరింత మెరుగుపరిచి అమలు చేయాలని తల్లిదండ్రులు, విద్యార్థులు కోరుతున్నారు..

**అల్పాహీరం బిల్లులు నేటి వరకు రాలేదు**

సీఎం బ్రేక్ఫాస్ట్ పథకాన్ని అమలు చేసిన పాఠశాలలకు అక్టోబర్ నెల నుండి ఫిబ్రవరి వరకు బిల్లులు మంజూరు కాలేదు. ఏజెన్సీలు పెట్టుబడులు పెట్టి అల్పాహారం అందించారు. బిల్లులు రాకపోవడంతో ఏజెన్సీ మహిళలు లబోదిబోమంటున్నారు. ఒక విద్యార్థికి అల్పాహారానికి రూ.10.50 పైసల బిల్లు నిర్ణయించారని, నేటి వరకు చెల్లించలేదని వారు వాపోయారు. మధ్యాహ్న భోజనం పథకంతోపాటు అల్పాహార పథకం కొనసాగిస్తే కొంతవరకు గిట్టుబాటు అవుతుందని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**విడుదలైన బడ్జెట్ మేరకు బిల్లులు పంపించాం, త్వరలో జమవుతాయి**

**మండల విద్యాధికారి సలీం షరీఫ్**

సీఎం బ్రేక్ఫాస్ట్ పథకానికి ఏజెన్సీలు చేసిన కాలానికి ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్ మేరకు బిల్లులు చేసి కోశాధికారి కార్యాలయానికి పంపించాము. త్వరలో ఏజెన్సీల ఖాతాలో జమవుతాయి. పై అధికారుల ఆదేశాల మేరకు పథకం తాత్కాలికంగా నిలిచిపోయింది. తదుపరి కార్యాచరణను అధికారుల ఆదేశాల మేరకు చేపడతాం.

# సీసీఐ(ఎఫ్‌సీఐ) పత్తి గోదాములో అగ్నిప్రమాదం

మొదటి పేజీ తరువాయి

ప్రమాదాన్ని సిబ్బంది గమనించి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన భువనగిరి, రామన్నపేట, మోత్కూరు, యాదగిరిగుట్ట, ఆలేరు ప్రాంతాల నుండి మంటలు ఆర్పే యంత్రాలతో ఘటన స్థలానికి చేరుకుని మంటలు ఆర్పుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి జయకృష్ణ, చౌటుప్పల్, ఏసీపీ మధుసూదన్‌రెడ్డి, రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది, కరుణాకర్‌రెడ్డి, స్థానిక ఎస్సై మహేందర్‌లాల్, ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.